Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 12-9-42 * No. 154

315448

చర్చిలుప్రధానిధోరణికిఅమెరీగారిసమర్థన

పార్లమెంటులో భారతసమస్యపై చర్చకు ప్రత్యుత్తరము

గాంధిజీపై ఆరోపణలు

భారత ప్రభుత్వ చర్యకు ఆమోదము

ప్రధానిప్రసంగవైఖరిపై సభ్యుల ఖండన

లండను, సెప్టెంబరు 11:—

నేడు కామన్సుసభలో భారతదేశమును గురించిన చర్చను అర్థరు గ్రీనువుడుగారు ప్రారంభించిరి. భారతమంత్రి అమెరీగారు వర్చకు ప్రత్యుత్తర మిచ్చుచు అనతికాలములోనే భారతీయులందరును కలసి ఒక రాజ్యాంగ నిర్మాణమును అంగీకరించెదరను విశ్వాసము తమకుగలదని చెప్పిరి. గాంధిగారు ప్రారంభించే ఉద్యమం ఆదివరకు వాటికన్న తీవ్రంగా ఉండునని చెప్పటం చేతనున్ను అ. భా. కాంగ్రెసు సంఘం దాన్ని ఆమోదించటం చేతనున్ను భారత ప్రభుత్వం నిర్బంధవిధానానికి దిగక తప్పినది కాదు అనిన్ని చెప్పిరి.

అమెరీ ప్రత్యుత్తరము

లండను, సెప్టెంబరు 11:—

అమెరీగారు చర్చకు ప్రత్యుత్తరమిచ్చుచు నీ క్రిందివిధముగ జెప్పిరి:—

"ఇండియాపరిస్థితులనుగురించి ఇప్పుడు సభలో జరిగిన చర్చ చాలా ముఖ్యమైనది అల్లెన్‌గారు చెప్పిన మాట సత్యము. సభలో అల్లెన్ గ్రీన్‌వుడ్ షిస్వెల్‌గార్లు చర్చిలుగారి ప్రసంగమును విమర్శించుచు అది ఉద్రేకము రేకెత్తించునియు, దానిలో సాహసవాక్యములు కలవనియు, కొన్ని లక్షలమందికి అది వెగటు పుట్టించుచున్నదనియు అతి తీవ్రముగా విమర్శించిరి. ఈ విమర్శ సరియైనదా?

యుద్ధానంతరము భారతదేశభవిష్యత్తును భారతీయులే నిర్ణయించుకొనవలెనను బ్రిటిషుప్రభుత్వ నిర్ణయమును చర్చిలుగారు వక్కాణించిరి. ఇందులో ఉద్రేకము కలిగించుటకు గాని వెగటుపుట్టించుటకు గాని ఏమైనా ఉన్నదా? ఈవిధంగా భారతీయులకు స్వయంనిర్ణయపు హక్కును ప్రసాదించినందుకు యావత్తు ప్రపంచము మనసుపొగడినది. ఇండియా పట్ల బ్రిటిషుప్రభుత్వం వారవలంబించుచున్న ప్రశంసనీయమగు ఈవైఖరిని ప్రపంచములో అన్నిచోట్లలోను చాటవలెనని రీడ్లీగారు చేసినసూచన సబబైనది. అమెరికాలోను ఇచ్చటను శత్రుహంచన లేకుండ ఇట్టిప్రచారము గావించుచున్నాము.

ఇక చర్చిలుగారు తమ ప్రసంగములో చెప్పిన రెండవఅంశము భారతదేశపు జనాభా లెక్కపైన ఆధారపడియున్నది. 1941 లో తయారైన జనాభా లెక్కలను పరిశీలన చేసిన భారతదేశములో అధిక సంఖ్యాకులకు కాంగ్రెసు ప్రతినిధికాదని, వారు బుజువుపరచిరి. జనాభాలెక్కల నుదాహరించుటలో ఏమైనా తప్పు ఉన్నదా?" కార్మికసభ్యులను డేవిస్‌గారు ఈసమయమున లేచి "ఈ లెక్కల నెవరు తయారుచేసిరి" అని అడిగిరి. అమెరీగారందుకు బదులు చెప్పుచు ఈ రీతిగా ప్రసంగము కొనసాగించిరి:—

"ఈ లెక్కలను ఎవరు తయారుచేసినను వారు,ఇతరులలో ఉద్రేకము రేకెత్తించునుద్దేశ్యముతో వాటిని తయారుచేయలేదు. ఆరేళ్ళక్రిందట ముస్లిములు కాంగ్రెసువారికి అనుకూలముగ వోట్లు ఇచ్చినమాట నిజమే.

కాంగ్రెసు స్వల్పసంఖ్యాకప్రతినిధి మాత్రమే

కాని తర్వాత కాంగ్రెసుమంత్రివర్గముల చర్యలకు రోసి ముస్లిములు కాంగ్రెసుపట్ల అభిమానమును త్యజించిరి. కాంగ్రెసుతో ఏకీభవించని హిందూమహాసభ మొదలగుపక్షములలో చేరిన హిందువులకన్న కాంగ్రెసులోనున్న ముస్లిములయొక్కయు నిమ్నజాతులయొక్కయు సంఖ్య దామాషా లెక్కప్రకారం చాలా తక్కువ యని బల్లగుద్ది చెప్పవచ్చును. కాబట్టి కాంగ్రెసును హిందువులుగాని ముస్లిములుగాని నిమ్నజాతులవారు గాని అధిక సంఖ్యాకులు అనుసరించుటలేదు. దేశంలో అధికసంఖ్యాకులుగాక స్వల్పసంఖ్యాకులు మాత్రమే కాంగ్రెసు అందుచేరిరి. చర్చిలుగారు సంఖ్యాపూర్వక ప్రమాణములతో బుజువుచేసిన ఈ సంగతి బ్రిటనులోను అమెరికాసంయుక్త రాష్ట్రములలోను చాలా క్రొత్తగా కనుపించి ఆశ్చర్యము కలుగవచ్చును. కాని భారతదేశమే కాంగ్రెసు కాంగ్రెసే భారతదేశము అని కాంగ్రెసు నాయకులు ప్రపంచమునకు తెలుపుటకై చేసిన ప్రకటన లెంత సత్యేతరములో దీనివల్ల బాగా తెలిసివచ్చును. కాంగ్రెసుపార్టీ ఆడినిసది ఇచ్చినచో ఇండియా వాంఛితమును ఈదేర్చినట్లే అనివారు చాటిరి. కాని కాంగ్రెసుతో ఏకీభవించని సంస్థలు ఇండియాలో అనేకమున్నవి. భారతదేశమున కేమి కావలెనను విషయమున ఈ సంస్థలు ఏకాభిప్రాయమును ప్రకటించుటలేదు.

చర్చిలుగారు తమ ప్రసంగములో తెలిపిన మూడవ అంశము భారతదేశములో అల్లరులను గురించిన వివరణము. దానిలో ఆతిశయోక్తులు లేవు. అచ్చట అల్లరు లేరీతిగా నుండునో అచ్చట ఉండి వచ్చిన స్లాన్లీ రీడ్‌గారున మకు చెప్పిన సంగతులను బట్టి ఊహించవచ్చును. ఇండియాలో అల్లరులనణచి శాంతి నెలకొల్పినందుకుగాను అచ్చటి పోలీసుదళమును సివిలుద్యోగులనుచర్చిలుగారు అభినందించుటలో తప్పన్న దాని రక్తము ధారపోసి యుద్ధములో శత్రువుకు వెఱపు కలిగించుచున్న భారతసైనికోత్తములను వారు ప్రశంసించుట తప్పా? ఈజిప్టుకుపోయిపచ్చిన మన పార్లమెంటు సభ్యుడు వారి శౌర్య ధైర్యము లద్భుతమని వర్ణించెను. రాజపుత్ర తుపాకి సైనికదళములు ఈ యుద్ధములో గొప్పపేరును సంపాదించుకొన్నవి.

చర్చిలుగారి ప్రసంగములో ఏ భాగము అభ్యంతరార్హమైనదో నిజముగా నేను కనుగొనజాలకున్నాను.

చర్చిలుగారి ప్రసంగధోరణి సరిగాలేదని కొందరు విమర్శించిరి. ఇండియాలో అల్లరుల ఫలితంగా ఈజిప్టునకును, వైనాకును, ఇండియాకును కూడ శత్రువువల్ల ఉపద్రవము హెచ్చుకానున్న సమయమున ఇండియా ప్రభుత్వమువారు తగినరీతిగా ప్రవర్తించి అల్లరుల నణచిరి.

గర్వపడుటలో తప్పులేదు

ధైర్యవచనములు పలికి మనలో ధైర్యము పురికొల్పుట చర్చిలుగారి కలవాటు. నదురు బెదురు లేకుండ మాట్లాడుటవారితీరు. ఒక గొప్పకార్యము నిర్వహింపబడినప్పుడు బల్లగుద్ది మాట్లాడక తప్పచేసిన వారివలె బెదరి బెదరి మాట్లాడవలసిన కర్మమేమి పట్టినది? ఈసమయమున షిస్వెల్‌గారే ప్రధానిగానుండి భారతదేశములో శాంతి యేర్పడినదని వారు విన్నచో వారుమాత్రము పార్లమెంటులో సగర్వముగా ఉపన్యసించెడి వారుకారా?"

ఇతరమంత్రు లామోదించిరా?

షిస్వెల్‌గారి ప్రశ్న:— "చర్చిలుగారి ప్రసంగ సారాంశమేమి, ప్రసంగధోరణి పేరన్నట్లుగా అమెరీగారు మాట్లాడుచు నామోద అనవసరంగా నిందారోపణ గావించుచున్నారు. చర్చిలుగారి ప్రసంగమును, ప్రసంగధోరణిని, బ్రిటిషు యుద్ధమంత్రివర్గములో ఇతర మంత్రులందరు ఆమోదించిరా?

అమెరీగారు:— మీ వాక్యధోరణి కన్న చర్చిలుగారి ప్రసంగధోరణి మేలుగానే యున్నది. ఇతర మంత్రుల ఆమోదమును గురించిన ప్రశ్నకు చర్చిలుగారే జవాబు చెప్పిరి. నేను చెప్పవలసిన దేమియు లేదు.

గాంధిగారిపై ఆరోపణలు

అమెరీగారు తర్వాత ఉపన్యాసమును ఇట్లు సాగించిరి:—

"లోతుకు దిగి కాంగ్రెసు ఉద్దేశ్యములను విచారించకున్నను, అల్లరులను బయలుదేరదీసిన కాంగ్రెసుపై తగినచర్య గైకొనవలసిన అవసరమున్నదా లేదా అను మాటకు మీరు బదులుచెప్పుడు. క్రిప్సుగారు భారతదేశమును వదలివేసినప్పటినుండి, కాంగ్రెసు గాంధిగారి నాయకత్వమున ఇండియాలో ప్రభుత్వమును స్తంభింపజేయు ఉద్యమమును ప్రారంభించుటకు సిద్ధముగా నుండెను. 'నా జీవితములో ప్రభుత్వముతో జరుగు ఈ పోరాటము చాలా ఘోరముగానుండును.' అని గాంధిగారే చెప్పిరి. ఈ పోరాటము త్వరలో ఇటో అటో తేలునని చెప్పిరి.

"బానిసలనమును తొలగించుకొనుటకు భారతీయులు బాంబులను ఫిరంగిగుండ్లను తుపాకిగుండ్లను ఎదుర్కొనవలెను అని వారొకమాటు చెప్పిరి. యుద్ధకార్యములకు గాను పరిహారమిచ్చి ప్రభుత్వంవారు ప్రజల ఆస్తులను తీసికొనుటకుగూడ వారభ్యంతరము తెలిపి అహింసాపద్ధతులవల్ల కాని, అహింస పట్టుపడని సందర్భములలో దౌర్జన్యము ప్రయోగించి కాని, ప్రజాప్రభుత్వ యత్నము

(2-వ పేజి చూడుడు)

"చర్చిలు ప్రకటన రాజనీతిజ్ఞత లేకుండా ఉన్నది"

ఆయన ప్రధానాంశాన్నే వదిలేసిరి

భారతనాయకుల విమర్శ

కాంగ్రెసువాంఛితాన్ని దేశమంతా బలపరుస్తున్నది

ఢిల్లీ, సెప్టెంబరు 11:—

"చర్చిలుగారి ప్రకంసవల్ల వారికి రాజకీయవ్యవహార నిర్వహణనైపుణ్యము లేదని వెల్లడియగుట మాత్రమేగాక భారతదేశమంతటను ప్రజలకు విషాదమును కల్పించుచున్నది" అని

పార్లమెంటుసభలో నిన్న చర్చిలుగారు ఇండియా విషయమై చేసిన ప్రసంగమును గూర్చి హిందూమహాసభ స్థానములు కమిటీ సభ్యులను డా॥శ్యాముప్రసాదముఖర్జీగారును, డా॥ మూంజీగారును, రాజా మహేశ్వరదయాలుగారును, ఎన్. సి. ఛాటర్జీగారును, రావుబహదూరు మెహరుచందుకన్నాగారును యీక్రిందిరీతిగా ఒక ప్రకటన చేసిరి.

ప్రజలకు విషాదమును కల్పించుచున్నది. ప్రస్తుతమందు దేశములోనున్న నిజపరిస్థితులను బ్రిటిషువారు గ్రహింపజాలకపోయిరి. కాంగ్రెసు మహాసభవారు అప్పుడప్పుడు అవలంబించుచుండిన కొన్ని వ్యవహారమార్గములను ఆమోదించనటువంటివారు కొందరు కలరు. కాని కాంగ్రెసు మహాసభ ఎవరో కొందరు స్వలాభాపేక్షకులు కల్పించిన రాజకీయ సంస్థకాదు. రమారమి అర్ధశతాబ్దమునుండియు కాంగ్రెసు మహాసభయొక్క ఉద్భవమువల్లను, కాంగ్రెసునాయకుల స్వార్థత్యాగమువల్లను భారతీయులకు ఆత్మగౌరవమును ఆత్మస్వాతంత్ర్యకాంక్షయును వృద్ధియైనవి.

భారతదేశమును స్వతంత్రరాజ్యంగా బ్రిటిషువారు పరిగణించక పోవుటవల్లను భారతీయులకు అధికారమును ఒప్పగించక పోవుటవల్లను దేశములో విశ్వేషంగా ప్రజలకు ఆశాభంగమున్నూ విద్వేషమున్నూ కలిగినది.

కాంగ్రెసు మహాసభవారు తప్పక్రోధవశేత్రొక్కిరని అనుకొందాము. కాని ఒక తప్పుపనికి ప్రతిక్రియగా మరొక తప్పుపనిని చేయవచ్చునని వాదింపగలమా? బ్రిటిషువారుచేసినపని మరింతఘోరమైనతప్పుపనిగా నున్నది.

భారతదేశానికి స్వాతంత్ర్యంకావలెననీ యుద్ధము జరుగుచున్న కాలములో తాత్కాలికముగాజాతీయప్రభుత్వము నొకదానినిప్రతిష్ఠించవలెననీన్నీ కాంగ్రెసువారు మాత్రమే కోరుటలేదు. దేశములోని అన్ని పార్టీలవారును కోరుచున్నారు. దేశంలో ఎన్నిపార్టీవిభేదములున్నప్పటికి భారతదేశమును స్వతంత్రరాజ్యంగా పరిగణించవలెననియు, జాతీయప్రభుత్వవర్గమునకు అధికారమును ఒప్పగించవలెననియుఅన్నిపార్టీలవారును కోరుచున్నారనే విషయమును చర్చిలుగారు గ్రహించలేదా? కాని యీమాట చర్చిలుగారు ప్రస్తావించలేదు. కాని, ఆ విషయం కప్పిపుచ్చిమాట్లాడుటకు వీలు లేదు.

భారతదేశసమస్యయొక్క ముఖ్యసారాంశం ఒక్కటే కలదు. బ్రిటిషువారు తమ చేతులలో ఉన్న అధికారమును భారతీయులకు ఒప్పగించెదరా లేదా?

నీటికిమాటికి క్రిప్సుగారి సూచనలను గూర్చి ప్రస్తావించడం చాలా అసహ్యకరంగా ఉంటుంది. ఎందువల్లనగా క్రిప్సుగారు సూచించిన ఏర్పాటును భారతదేశంలోని అన్ని పార్టీలవారును నిరాకరించియుండిరి. కనుక క్రిప్సుగారి సూచనలను పునశ్చరణగా ప్రస్తావిస్తే భారతీయులకు మరింత విషాదకరముగా నుండగలదు. క్రిప్సుగారి ప్రణాళికలో భారతీయులకు యీ యుద్ధకాలములో యివ్వబడేపెత్తనం ఏమిన్నీ లేదు. కాబట్టి చర్చిలుగారు తాత్కాలిక జాతీయప్రభుత్వవర్గమున కొక ప్రణాళికను తయారుచేయవలెను.

భారతదేశంలో ప్రస్తుతం నిర్బంధ విధానం చలాయింపబడుటవల్ల ప్రజలకు బ్రిటిష్‌వారియెడల ద్వేషం మరింత ఎక్కువైనది.

రష్యా, అమెరికా, చీనాప్రతినిధులతో కూడా కలిసి చర్చిలుగారు స్వయంగా ఇండియాకు వచ్చి వ్యవహార పరిస్థితులను స్వయముగా తెలిసికొనవలెను.

భారతదేశ సమస్యను బ్రిటిషువారు ఏవిధంగా పరిష్కరించగలరో దానిని బట్టి బ్రిటిషువారి యుద్ధ సంకల్పములు యెంత స్వచ్ఛమైనవో బోధపడగలదు.

వివిధ పక్షములతో హిందూమహాసభానాయకుల సంప్రతింపు

చర్చిలుగారి ప్రసంగమైనప్పిమ్మట దేశంలోని వివిధరాజకీయ పక్షముల ప్రతినిధులతో హిందూమహాసభ స్థానములు కమిటీవారు కలిసికొని మాట్లాడుచున్నారు. రాజకీయ సమస్యా పరిష్కార మార్గమును నిర్ణయించుటకై ఈ సంప్రదింపులను జరుపుచున్నారు. నేడు దయం ఢిల్లీ అసెంబ్లీ సభలోని యూరోపియను పక్షమువారితో మాట్లాడికి. ఆజదు ముస్లింమహాసభ ప్రతినిధులతోను మెహమీనులతోను మాట్లాడికి.

జిన్నాగారితో డా॥ శ్యాముప్రసాదముఖర్జీగారు ఢిల్లీలో నేటిసాయంకాలం మాట్లాడెదరు. డా॥ బి. యస్. మూంజీగారిని స్థానములగా ఆహ్వానించినందున ఢిల్లీకి విచ్చేసిరి.

ఆజదు ముస్లింసభవారి పక్షమున అల్లాబక్షుగారును మెహమీనులతరఫున మీకు నేడు చర్చిలుగారి ప్రసంగమునుగూర్చి అభిప్రాయ ప్రకటనలు చేయబడును. (అ. ప్రె)

(7 కాలము తరువాయి)

అమెరికావారికి తెలుపుటవసరము. ఇందుతోపాటు విభేదములను, వైషమ్యమును తొలగించుటకు గట్టిప్రయత్నములు జరుగుచున్నవని గూడ తెలుపుటవసరము. పోరాటములో మనము గెలిచితిమని చెప్పుటవల్ల మాత్రము ప్రయోజనము లేదు. మనము కాంగ్రెసుకును సంఘర్షణ ప్రారంభమైనందువల్ల ప్రతి దేశములోను మనపు ప్రతికూలముగా అభిప్రాయ మేర్పడును. అల్లరుల నడంచుట అందరికిని యిష్టమే కాని చర్చిలు ప్రకటనయే ఆఖరుమాట యగుచో ఈ దేశములోను, మిత్రమండలి దేశములలో గూడ చాలా నిరుత్సాహము కలుగును.

కాంగ్రెసును కాదనలేరు

చర్చిలుప్రకటనపై లండను టైమ్సు వ్యాఖ్య

"డెయిలీటెలిగ్రాఫు" ఆగ్రహం

లండను, సెప్టెంబరు 11:—

చర్చిలు ప్రకటనపై లండన్ టైమ్సు సంపాదకీయ వ్యాసము వ్రాయుచు నిట్లు చెప్పుచున్నది:—

కాంగ్రెసు ఆలోచనాపరులకు భారతీయులందరి అభిప్రాయముగాని అధికసంఖ్యాకుల అభిప్రాయముగాని ప్రకటింపదు. ఒక్క కాంగ్రెసు అభిప్రాయము నాధారముగాగాని రాజీపడుటకు వీలులేకపోయినను కాంగ్రెసును నిర్లక్ష్యముచేసి ఒడంబడిక చేసికొనుట దుర్ఘటమనిగూడ గ్రహింపవలెను. ఇండియాలో ఇతర పార్టీలవారు గూడ స్వాతంత్ర్యము కోరుచున్నారు. శత్రువు ద్వారము తట్టుచున్న సమయమున భారతీయులందరిని మన పక్షమునకు ఆకర్షించుట అత్యావశ్యకము. భారతదేశములో ఇతర పార్టీల నాయకులు రాజీకై ప్రయత్నించుచుండుట ఆశ కెడమిచ్చుచున్నది.

కాంగ్రెసును నమ్మవీలులేదు

డెయిలీ టెలిగ్రాఫ్ యిట్లు వ్రాయుచున్నది.—కాంగ్రెసు భారత దేశాభిప్రాయము ప్రకటింపదని ప్రధాని చెప్పిన మాటలవలన స్పష్టమగుచున్నది. 23 కోట్ల 50 లక్షల ప్రజలు కాంగ్రెసుకు ప్రతికూలముగా నున్నారు. జపానీస్ పంచమపంక్తి వారి సహాయము గూడ కాంగ్రెస్ పుచ్చుకొను చుండుటచే కాంగ్రెస్ భారత సంస్థ యని గూడ చెప్ప వీలు లేదు. భారతదేశరక్షణకై చేరిన 10 లక్షల వాలంటీర్లకుగూడ కాంగ్రెస్ ద్రోహము చేయుచున్నది. శత్రువు ద్వారమువద్ద నుండగా కాంగ్రెసును నమ్మవీలులేదు. అపాయము తొలగువరకు గాంధితో రాయబారములు ప్రారంభింప వీలులేదు. తరువాత క్రిప్సుసూచనలను అమలుచేయుటకు సమాలోచనలు జరుపను. అందులో పోర్టుగాను పార్టీలో కాంగ్రెసు ఒకటై యుండును. ఈ ప్రకటన అనేక లక్షలమందికి ఆశాభంగము కలిగించునని షిస్‌వెల్ ఎందుకు తెలుపవలెనో తెలియదు. ఇందువలన శత్రువులకు ఆశాభంగము కలిగినదని చెప్పవచ్చును.

నేరస్థులను నిర్దయాత్మకముగా శిక్షింపుడు

భారతదేశములో అల్లరులు చేయుచున్నవారిని నిర్దయాత్మకముగా దండింపవలెననియు, కాంగ్రెసుతో రాయబారములు జరుపరాదనియు డెయిలీమెయిలు వ్రాయుచున్నది. ఇండియాప్రభుత్వము వెంటనే గైకొన్న చర్యలకు పత్రిక ఆమోదము తెలుపుచున్నది.

విభేదములను తొలగింపుడు

చర్చిలు ఉపన్యాసముపై వ్యాఖ్యానము గావించుచు మాంచెస్టరు గార్డియను యిట్లు వ్రాయుచున్నది.—

అమెరికావారి దురభిప్రాయమును తొలగించుటకు చర్చిలు ప్రయత్నించెను. అవసరము కలిగినప్పుడే మనం కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసితిమనియు, కాంగ్రెస్ తిరుగబడినను, భారతీయులలో నత్యధిక సంఖ్యాకులు తమపనులను శాంతముగా చేసికొనుచున్నారనియు

(6 వ కాలము చూడుడు)

శోచనీయ ప్రకటన

చర్చిలుప్రకటనపై భారతీయుల అసంతృప్తి

అధికారమును ప్రజల హస్తగతము చేయవలెను

కాంగ్రెసుకు దేశములో అత్యధికమగు పలుకుబడి కలదు

మదరాసు, సెప్టెంబరు 11:—

నిన్న కామన్సు సభలో ప్రధాని చర్చిలుగారించిన ఉపన్యాసముపై మాజీ మదరాసు ప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింద్రప్రకటన గావించిరి:—

భారతదేశము విషయమై యేమియు చేయకుండు తన పద్ధతిని చర్చిలుగారు దూషణతో కప్పిపుచ్చ ప్రయత్నించిరి. క్రిప్సు సూచనలను యింకను తాము ఆదరించుచున్నామని చర్చిలు చెప్పెనుగాని, భారతీయుల కోర్కెకు వ్యతిరేకముగా ఆయన చెప్పిన సాకులవలనను, వాదముల వలనను ఈ మాట సత్యము కాదని స్పష్టమైనది. బ్రిటిషువారి వాగ్దానముల యందును, ఉద్దేశ్యముల యందును ప్రజలకు కలిగియున్న అపనమ్మకమును వృద్ధిచేయుటకు చర్చిలు ఉపన్యాసము తోడ్పడును. ప్రధాని ఉపన్యాసము ప్రచారమునకై ఉద్దేశింపబడినది. అందులో అనేక హేత్వాభాసలు కలవు. వీనినన్నిటిని యిప్పుడు వివరింపబనిలేదు. చర్చిలుగారి వైఖరివలన గొప్ప అనర్థము వాటిల్లగలదు. అదియేదన, భారతదేశ రక్షణములో భారతప్రజలు ప్రమేయ మేమియు కలిగించుకొనకుండ నుండిరి.. ఇందువలన చాల ఉపద్రవము కలిగియుండెను. చర్చిలుగారి వైఖరివలన భారతదేశ రక్షణవిషయమై ప్రజలకు కలిగియుండిన ఉదాసీనభావము హెచ్చును. పసిఫిక్‌లో జపానును ఆపితిమని నమ్మకము కలుగువరకు, బ్రిటిషు సామ్రాజ్య తత్త్వజ్ఞులైనను యిట్టి వైఖరి వలంబించుట పాడిగాదు. భారతదేశము నందు కడుంగడు హెచ్చరికతో నుండు టవసరము. ఇట్టి సందర్భమున చర్చిలు యిప్పుడు చేసిన ప్రకటన భారతదేశరక్షణమునకు అత్యంతము హానికరము.

ఈసమయమున అత్యంత శోచనీయం

బొంబాయి, సెప్టెంబరు 11:—

సర్ చిమన్‌లాలు సెటిల్వాడ్ గారిట్లు ప్రకటించిరి.—

కామన్సుసభలో ప్రధాని గావించిన ప్రకటనప్రస్తుత సమయమున నత్యంత శోచనీయమనుటకెట్టి సందియము లేదు. భారతదేశ స్థితిగతుల నిజతత్త్వమును గ్రహింపకుండ ప్రధాని ఈ ఉపన్యాసము గావించెను. కాంగ్రెసు ముఖ్యమైన సంస్థకాదనియు, కాంగ్రెసుకు దేశములో పలుకుబడి లేదనియు, భారతదేశప్రజలలో స్వల్ప సంఖ్యాకుల అభిప్రాయమును మాత్రమే

(3-వ పేజి చూడుడు)

చార్‌మినార్ పాలిషు మిక్కిలి ప్రశస్తమైనది

FRENCH POLISH
FOR POLISHING FURNITURE
MADE FROM DENTURED SPIRIT
SIMPLEX
CHARMINAR BRAND
REGD. MANUFACTURED BY: E. P. CO
TRADE MARK
SIMPLEX D.

నైజాము డొమినియనులకు సోల్ ఏజంట్లు
నైజాం ట్రేడింగ్ ఏజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

కాశ్మీర్
వలన దగ్గు, ఆయాసము
కఫముల బాధలు తగ్గి
నందులకు సంతోష
పూర్వ అభివందనములు
క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.
Kasmir
KASMIR
KSHIRA SAMUDRAM PHARMACY
RAJAHMUNDRY

MARSHALL TRENT BOILERS
VERTICAL (CROSS TUBE)
శుభ్రముచేయడం సులభం.
నమ్మకంగా పని చేస్తుంది.
బొగ్గుగనుల పనికి, క్రేనులకు, ఫైర్ డ్రయివర్లకు, పంపులకు, అన్నితకాల ఆవిరి యంత్రములకు సంబంధించినవాటికి పనికివస్తుంది.
MARSHALL SONS & CO (INDIA) LTD.
CALCUTTA · BOMBAY · MADRAS · CAWNPORE · KARACHI · LAHORE · RANGOON.

పుస్తకములు

ఔనధర్మ - శాస్త్రవిధి - [illegible]	రు. 4-0-0
మహాపురుషుల జీవితములు	,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యావతారము	,, 2-0-0

మూడు ఒకేసారికొనువారికి రు. 6-0-0 మాత్రమే. పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

అమ్మకము

ప్రశస్తమైన బత్తాయారెంజ (సాత్కూడి) మొగ్గజేసిన నారెంజ మొక్కలు, రెండు సంవత్సరముల నాటివి 100 రు. 50/-లు. 25 కు లోపు. చిల్లర అమ్మకము, మొక్క 1-కి 0-10-0 ప్యాకింగు, రైలుచార్జీలు అదనము. ఆర్డరుతో, మంచిగా 25% చెల్లింపవలెను. యస్. సాంబసివన్, శెట్టిగుంట, యం. యస్. యం Via కోదూరు (కడప) P. O.

నోటీసు

గుంటూరు మునిసిపలు ఆఫీసులో ది 24—9—42 తేది శుక్రవారంరోజున నున్న, దరిమిలా రోజులలోనున్న ఉదయం 8-30 గంటలకు కమీషనరువారిచే యీక్రింది హక్కును బహిరంగముగా వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచినవారు గుంటూరుమిల్లా గజెటు సప్లిమెంటు 12-9-42 తేదిన గజెటు ఎక్స్ట్రాక్షిన్నరిగా ప్రచురించబడిన వేలంనోటీసును చూచుకొనవచ్చును.

హక్కు-వివరం

1—10—42 తేదినుండి 31—3—43 తేదివరకు మునిసిపలు కూరగాయల చేపల మార్కెట్లలో ఫీజులు అద్దెలు వసూలుచేసికొను హక్కు.

గుంటూరుమునిసిపాలిటీ, గుంటూరు. 9-9-42.	ఎస్. కృష్ణయ్యచెట్టి, కమీషనరు.

ప్రఖ్యాతిచెందిన సినిమాతార

ఎమ్. వి. రాజమ్మ

ఇట్లు చెప్పుచున్నది:—

"నా దర్శ సౌందర్య రహస్యమంతా దక్షిణ సబ్బుల మాహాత్మ్యమే. అది దేహమును దర్శనా సుందరపరచి దర్శకులు నమస్కరించే విశేషమని శాంతిమంతం చేయును. దక్షిణ సబ్బుల మృదుసుగంధ పరిమళం అందరిని ముగ్ధులను చేయును." (సం) ఎం. వి. రాజమ్మ.

వివరములకు:—

సౌత్ యిండియా సోపువర్క్సు, జి. టి. మదరాసు.

బహిష్టు, గర్భము కారణముచే నైనను 4, 5, మాసములుగా బిలిబిలిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావం రిజిష్టర్డు, నిజమైనదిగా చూచును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0 "పర్వతి" గర్భస్రావం మెంటు రిజిష్టర్డు సౌందర్యమునిచ్చును. ఆరోగ్యమును, చిరకాల నర్మము ప్రసాదమును కలిగించును. శాస్త్రరీతిగా నుండుటకు రు. 3/- తొలాంకి కము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడు

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతమగు లయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించనిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు, శ్వాసవాసనవేయును. టిచి తప్పును. అపానవాయువు ఉద్భవించును. తలనిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుటకసహ్యముగాను, దుర్వాసన వేయుచు, దీర్ఘాలోచనాతత్పరులగుదుడు. ప్రతివారు మీ దగ్గరనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ క్రుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి నందింపచేసికొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 M

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపదశుద్ధతియ 1942 సం॥ సెప్టెంబరు 13 ఆదివారం

ఆ॥ తృ సా 6-55 సు సం 2-5 వర్జ్యం ప 10-21 మొ 11-55 కు.

సు॥ చవితి సెప్టెంబరు 14 సోమవారం

సా॥ చ సా 5-28 స్వా రా 1-14 వర్జ్యం ఉ 7-29 మొ 9-1 కు వినాయకచవితి.



ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 12 తేది శనివారము

ఎమరీ అసత్యాలు

చర్చిలు ప్రసంగానంతరము భారత సమస్యను గురించి కామన్సుసభయందు జరిగినచర్చ—బ్రిటిషు ప్రభుత్వోద్దేశముల గురించి ప్రపంచమున వ్యాపించుచున్న ప్రతికూలాభిప్రాయములను మరింత బలపరచునే గాని ఏమాత్రమును తగ్గింపదు. ప్రభుత్వము తరపున చర్చను ముగించిన భారతమంత్రి ఎమరీ, చర్చిలువలె నంత దురహంకారముతో ప్రసంగింపకపోయినను, బ్రిటను భారతదేశముపై నిపుడు అధికారమును వదలుకొనుటకేమాత్రమును ఇష్టపడుట లేదను విషయమునే స్పష్టపరిచెను. బ్రిటిషు ప్రభుత్వనాయకు లిపుడు భారతీయులపైననే నెపము వేసి, అమెరికా మొదలగు మిత్రదేశములయందు సానుభూతిని సంపాదించుటకు ప్రయత్నించుచున్నారే గాని, భారతీయులతో సఖ్యత కుదుర్చుకొని దేశము యొక్క సానుభూతి సహకారముల నందవలెననువాంఛ ఏమాత్రమును కనుపింపదు. ఇందుకుగాను, ఎట్టి అసత్యముల కల్పించి ప్రచారమునర్చుటకైనను బ్రిటిషునాయకులు సంకోచించుట లేదు.

క్రిప్సు రాయబారముల సమయమున గాంధీజీ జోక్యము గల్గించుకొనుటచే కాంగ్రెసు కార్యసంఘము తన వైఖరిని మార్చుకొనెనని అమెరికా రాయను, క్రిప్సుగారున గావించిన ఆరోపణ అట్టి అసత్యములలో నొకటి. ఈ యారోపణ కిదియే ప్రథమము గాదు; కొంతకాలముక్రిందట క్రిప్సుగా రిటులనే నుడువగా, అందేమాత్రము నిజము లేదనియు తాను ఢిల్లీనుండి తిరిగి వచ్చినపిదపనే కార్యసంఘమువారు ఢిల్లీలో సమావేశమై క్రిప్సుసూచనల చర్చించిరనియు, నూజువాణిగా గాని వ్రాతమూలముగ గాని కార్యసంఘమునకును తనకును ఈ విషయమై ఎట్టిసంప్రదింపులును జరుగలేదనియు గాంధిమహాత్ము డపుడు ప్రకటించెను. కాంగ్రెసుఅధ్యక్షుడు గూడ ఆ విషయమును ధ్రువపరచెను. అట్టిచో ఇంకను ఆ యారోపణనే పదేపదే గావించుటకు క్రిప్సుగారును ఎమరీయును సిగ్గుపడకుండుట శోచనీయము. అసలు జరిగిన దేమనగా— గాంధిమహాత్ముడు ఢిల్లీనుండి వెడలిపోయిన పిదప కార్యసంఘ మీ సూచనలను చర్చించిరి. కార్యసంఘమువారితో జరిగిన సంప్రదింపుల ఫలితముగా క్రిప్సుగారు, ప్రస్తుత రాజ్యాంగము నందు కొన్నిమార్పులను గావించి జాతీయ ప్రభుత్వమును నియమించుటకు బ్రిటనుతరపున అంగీకరించెను. కాంగ్రెసు కార్యసంఘమువారు సమాధానము కుదిరిన దని సంతసించుచున్న సమయమున—క్రిప్సుగారా కస్మికముగ, తన అభిప్రాయమును మార్చుకొని అదివరకు కుదిరిన సమాధానమును భగ్నమొనర్చి వెడలిపోయెను. అది జరిగిన చాలా రోజులకు గాని కార్యసంఘమును, గాంధిమహాత్ముడును శాసనోల్లంఘనోద్యమమును గురించి దలపెట్టలేదు.

కాంగ్రెసు అవలంబించిన కార్యక్రమము, శత్రులకు సహాయకరముగ నున్నదని ఎమెరీగారు నుడివిరి. కాంగ్రెసుకంటెను గూడ తమ వైఖరి శత్రుదేశముల కెక్కువ సంతసమును గల్గించుచున్నదను విషయము చర్చిలుగాని, ఎమరీగాని గుర్తించగల్గు చున్నటుల లేదు. భారతదేశముపై వీరవలంబించుచున్న వైఖరివలన, మిత్రమండలి ప్రపంచజాతుల స్వాతంత్ర్యము కొరకును, ప్రజాపరిపాలనా సూత్రములకొరకును పోరాడుచున్నదను వాదము నిరాధారమైనదని అక్షరాజ్యము లిక ప్రచారమొనర్చుకొనవచ్చును. వీరివైఖరివలన, 40 కోట్ల భారతీయుల సహాయ సహకారముల నందు నవకాశము మిత్రమండలికి తప్పిపోవుచున్నది. ప్రభుత్వ నిర్బంధచర్యలవలన, ప్రజలలో రోషాగ్రహములును నిరాశయు అధికమైనకొలదియు స్థితి మరింత క్లిష్టమై మిత్రమండలి స్థితి దుర్బలమగును. ఇట్టి చర్యలవలన చర్చిలు శత్రుల కొనర్చుచున్న దానికంటె ఎక్కువ సహాయము మెద్దియు నుండజాలదు.

కాని ఈ సందర్భమున, బ్రిటను నందలి లిబరలు కార్మికపక్షములు తమధర్మమును విడనాడుట శోచనీయము. చర్చిలు ధోరణి చాల కఠోరముగ నున్నదని లేబరుపక్ష నాయకు డగు గ్రీన్ వుడ్‌గారు ఖండించినను, మంత్రివర్గమున కార్మికప్రతినిధు లగు మేకరు ఆట్లీ మొదలగువారు తన ప్రసంగమును కామోదించిరని చర్చిలు ప్రకటించెను. చర్చిలు విధానమును మంత్రివర్గమునందలి కార్మికనాయకులామోదించిన పిదప, కామన్సుసభలో ఇతర కార్మికసభ్యులు గావించు విమర్శలకు ఎక్కువ విలువ యుండదు. కార్మికపక్షము వారి విధానమును నిజముగ నిరసించుచున్న యెడల, మంత్రివర్గమునందలి ప్రతినిధులు తమపదవులకు రాజీనామాల నొసగునటుల జేయవలెను. అపుడు గాని, వారి సలహాలను లక్ష్యపెట్టువా రుండరు.

నవోరోసిస్కు పతనము

నవోరోసిస్కును శత్రువు లాక్రమించుకొన గల్గుదు రని చాలరోజులు గ అనుకొనుచున్న దేరష్యసులీ ప్రాంతములలో అడుగడుగునను శత్రులనిరోధించుచు దారుణముగ పోరాడుచున్నను, శత్రులకున్న సహాయసంపత్తిగాని ఆయుధసంపత్తి గాని రష్యనులకు లేకపోయినది. అట్టిస్థితిలో నవోరోసిస్కు— నింతకాలమువరకు సంరక్షించుకొనగల్గుట యె చాల గొప్పవిషయమని అంగీకరింపక తప్పదు. క్రైమియాలో సెబాస్టపూల్ రేవు శత్రుస్వాధీనమైనప్పటి నుండియు రష్యను యుద్ధనౌకాదళ మీ రేవును కేంద్రముగ నుపయోగించుకొనుచున్నది. నవోరోసిస్కు— రేవు శత్రుల స్వాధీనమగుటతో నల్లసముద్రము నందలి రష్యనునౌకాదళము నిరాశ్రయమై పోవును. ఈ రేవునకు దక్షిణముగ మరి కొన్ని చిన్నరేవులు గలవు. కాని, వాని లో టర్కీ సరిహద్దులకు సమీపమున నున్న బాటూంనందు తప్ప, యుద్ధనౌకలకు అవసరమగు సౌకర్యములు లేవు. బాటూంనందైనను, నౌకలకు మరమ్మతు లొనర్పగల కర్మాగారములు లేవు. అయినను, రష్యను నల్లసముద్రపు నౌకాదళ మిక బాటూం రేవునే ఆశ్రయముగ నుపయోగించుకొనవలసి వచ్చును. నవోరోసిస్కు— పతనముతో, నల్లసముద్రతీరముమీదుగ దక్షిణ కాకేసియాను ప్రవేశించుటకు శత్రుసేనలకు సుకరమగు రహదారీగూడ లభించినది. శత్రువులీ యవకాశమును పూర్తిగ నుపయోగించుకొనునో, దక్షిణ కాకేసియాకును టర్కీ—పర్షియా సరిహద్దులకును ప్రమాదము సన్నిహిత మగును.

కామన్సులో భారతదేశ చర్చ

ప్రధాని ప్రసంగవైఖరిపై సభ్యుల విమర్శ

(1-వ పేజి తరువాయి)

లను ప్రతిఘటించవలెననియు, విరకుండుట పురుషలక్షణము కాదనియు గాంధిగారు పత్రికాముఖమున ప్రకటించిరి.

అఖిల భారత కాంగ్రెసుకమిటీ సమావేశమువరకు ఆగితిమి

బొంబాయిలో భారత కాంగ్రెసు కార్యవర్గము శాసనోల్లంఘనతీర్మానము చేసిన వెంటనే కాంగ్రెసు నాయకులను జైలులో నుంచుటకు తగిన కారణముండెను. కాని అఖిల భారత కాంగ్రెసు సంఘము సమావేశమయువరకు ఆగి ఆసంఘముగూడ తీర్మానము నామోదించినదని తెలిసిన తర్వాతనే సర్వస్వైకొంటిమి.

కాంగ్రెసుశాసనోల్లంఘనకార్యక్రమము

ప్రభుత్వోద్యోగులు రాజీనామా ఇయ్యవలెననియు, సాధులవద్ద పికెటింగుజరుగవలెననియు రయిలుబండ్లలో గొలుసులు లాగి రయిళ్లను ఆపివేయవలెననియు టిక్కెటు లేకుండా రయిళ్లలో ప్రయాణముచేయవలెననియు తంతి టెలిఫోను తీగలు తెంపివేయవలెననియు చెన్నపురిలోని రాష్ట్ర కాంగ్రెసుసంఘమువారు ప్రజలను ప్రబోధించుచు ఒకప్రణాళిక తయారు చేసిరి. వైళ్లపట్టాలు తొలగించవద్దనిరి గాని ఆ పనియు జరుగుచునే యున్నది. కాబట్టి ఇండియా ప్రభుత్వనిర్బంధకు కావలసినంత ఆధారమున్నది.

ఇండియాప్రభుత్వము స్వతంత్రాధికారము నమలువరచుట

అఖిలభారత కాంగ్రెసుసంఘము కాంగ్రెసు కార్యసంఘ తీర్మానమును అత్యధిక సంఖ్యతో ఒప్పుకొనగానే బ్రిటిషుప్రభుత్వముతో మాటాడుచుండనే ఇండియా ప్రభుత్వము సాంత బాధ్యతపైన 11 గురు భారతీయసభ్యులుగల వైస్రాయి కౌన్సిలుయొక్క సలహా పైకొని తగిన చర్యావిధానమున కుపక్రమించెను.

వైస్రాయి కౌన్సిలులో భారతీయ సభ్యుల అంగీకారము

ప్రభుత్వము గౌరవోచితమగుతీరిగా ప్రవర్తించుచున్నదని వైస్రాయి కౌన్సిలులోని భారతీయసభ్యు లంగీకరించిరి.

పార్లమెంటు సభలలో ప్రశ్న లుదయించునను భయముతో సభలు విరమింపబడువరకు ఇండియాప్రభుత్వంవారు ఆగియుండి తర్వాతనే కాంగ్రెసుపై ధ్వజమెత్తి రనుకొనుట పొరపాటు."

ఇండియెండెంటు కార్మికపక్ష సభ్యులను మార్టిన్సుగారు:-

"ఇండియాపట్ల బ్రిటిషు ప్రభుత్వంవారింతవరకు అవలంబించుచున్న వైఖరిని ఇండియాప్రభుత్వము తనంతట తానేమార్చి నిర్బంధవిధానమును స్వతంత్రముగా అమలు జరుపుట తగియున్నదా?

అమెరికారు:—శాంతి నెలకొల్పుటకై తానుచేసినపనికి బ్రిటిషుప్రభుత్వము వత్తాసియిచ్చునను ధైర్యముతో ఇండియాప్రభుత్వమట్లుచేసినది. అట్లుచేయుట ప్రశంసనీయము. బ్రిటిషుప్రభుత్వము తర్వాత తన మనఃపూర్వకమగు అంగీకారము తెలియబరచెను.

జిన్నాగారి ఆమోదము

అమెరికారింను ఇట్లుచెప్పిరి.—

"ప్రభుత్వమువారు కాంగ్రెసుదెబ్బ కొట్టువరకు వేచియుండక, తామే మొదట కాంగ్రెసుపై దెబ్బకొట్టిరని జిన్నాగారు ప్రభుత్వమును సమర్థించిరి.

కాంగ్రెసువైఖరి మారవలెను

యావదధికారము తనకే కావలె నని కాంగ్రెసు కోరుటవల్లనే క్రిప్సుగారి రాజీప్రయత్నము విఫలమయ్యెను. కాంగ్రెసు నాయకులహృదయములో మార్పువలెను."

పార్లమెంటులో చర్చ

లండను, సెప్టెంబరు 11:—

నిన్నను పార్లమెంటు ప్రజలసభలో యిండియాను గురించి బ్రిటను ప్రధానమంత్రి చర్చిలుగారు చేసినప్రకటన పైని నేడు ఆ సభలో చర్చజరిగింది. బ్రిటను లేబరుపార్టీ నాయకులును వెనుక యుద్ధమంత్రివర్గంలో మంత్రిగా వున్నవారున్ను అయిన ఆర్థరు గ్రీనువుడు గారు చర్చను ప్రారంభించారు.

ఆర్థరు గ్రీనువుడుగారు

గ్రీనువుడుగారి లీలాన చెప్పారు:—

"ఈ సెషను ముగియగానే పార్లమెంటు సభలు విశ్రాంతినిమిత్తము నిలిపివేయబడెను. మళ్లీ చాలావారాలవరకూ పార్లమెంటుసభలు జరుగవు. నిన్న యీసభలో యిండియాను గురించి చర్చిలుగారు చేసినస్టేటుమెంటును మళ్లీ పార్లమెంటుసభలు జరిగేవరకు ఖండించకుండావుంటే అవతల దానిని ఖండించుట నిరుపయోగమే అవుతుంది. (కొందరు—హర్షధ్వనులను. కొందరు ప్రతికూలధ్వనులను చేయుట.)

చర్చిలుగారు తన వుపన్యాసములో వాడినభాష ఇండియా బ్రిటను దేశములకు సమాధానము కుదురుటకు తగినదికాదు. నిన్నను సభ్యులలో మిక్కిలి హెచ్చుమంది కేవలము భిన్నమైన అభిప్రాయమునే తెలిపారు. ఇండియాలోని పరిస్థితులను గురించి అభిప్రాయములలో భేదములు చాలా హెచ్చుగా వున్నాయనుట కేమీ సందేహములేదు కాని, వాటినిగురించి నేను నేడీ సభలో మాటలాడదలచుకోలేదు. చర్చిలుగారి వుపన్యాసమువల్ల యిండియాలోని ప్రజలలో మిక్కిలి ప్రతికూలమైనఅభిప్రాయమే కలుగుతుంది. అమెరికాసంయుక్తరాష్ట్రములలోని ప్రజలకుకూడా దీనివల్ల సదభిప్రాయము కలుగదు. నేను అస్పృశ్యులతో చేరగోరుతానేగాని కాంగ్రెసువారితో చేరగోరను. యీ అల్లరులన్ని కాంగ్రెసువారివల్లనేకలిగాయి. కాని ప్రధానమంత్రి నిన్నను నుడివిన వాక్యము లతని నోటినుండి వలువడదగినవి. కావు. యిప్పుడు యిండియాలోని ప్రజలలో యేర్పడిన ద్వేషభావమును తగ్గించుటకు ప్రయత్నించవలెనేగాని దానిని వృద్ధినొందించుటకు ప్రయత్నించుట రాజనీతిజ్ఞత కాజాలదు.

"ఇండియాలో శాసనోల్లంఘనము యింకా చాలా అధికముగా వ్యాపించినయెడల యిండియాలోస్థితి మిక్కిలి అధ్వాన్నమవుతుంది గనుక అది ఆలాగు వ్యాపించకుండా చేయవలెనన్నదీక్ష దొరతనమువారికెంతమాత్రమును తగ్గకూడదు. మధ్యతూర్పు ప్రాంతములో యుద్ధసన్నాహములకు నిరోధము కలుగకూడదు. శాసనోల్లంఘనమును వెంటనే పూర్తిగా అడచివేయనిచో యుద్ధసన్నాహములకు నిరోధము కలుగుటయే గాక మిక్కిలి ప్రబలమైన విపత్తుకూడా కలుగవచ్చును. కాని తలుపులోని మిక్కిలి చిన్నరంధ్రములోనుంచియైన వెలుతురు కనబడుతున్నంతకాలమున్ను అదికూడా కనబడకుండా చేయుట కొకడు ఆరంభమును తన కాలితో మూసివేయుచుండెల అతడు మిక్కిలి గొప్పబాధ్యతను వహించవలసి వుంటుంది." అని మా లేబరుపార్టీవా రిదివరకే ప్రకటించి వున్నారు. ఇండియాలోని పరిస్థితి యిప్పుడు అనేకచిక్కులతో కూడియున్నదని మనము తెలుసుకొనగలుగుటకు చర్చిలుగారు నిన్న నీసభలో వస్తుబోధకోపన్యాసము కిరిపిరు గాన్లెను చక్కగు చేయుట పూర్తిగ అనవసరము.

బ్రిటను దొరతనమునకు లోబడియున్న దేశములలోని ప్రజల విషయములో బ్రిటను దొరతనమువా రవలంబిస్తున్న పద్ధతిని చాలా దేశములవారు ఆమోదించుటలేదు. డొమినియనుకున్న, కోలనీకిన్ని గల స్థానమును అమెరికాదేశమువారు గుర్తించకపోగా తెలుసుకోలేదనే నేనను కుంటున్నాను. శ్వేతజాతుల పట్ల తప్పతక్కినజాతుల పట్ల బ్రిటను దొరతనమువా రిదివరకు న్యాయముగా ప్రవర్తించి యుండలేదు.

ఇండియాలో యేదోవక పార్టీవారు మాత్రమే కొన్ని మరతులను కోరినయెడల వాటి కన్నిటికిన్ని మన మంగీకరించుట సరియైన పద్ధతి కాదు గాని రెండు మూడు వారముల నుండి యిండియాలో పరస్పర విరుద్ధములైన ఆశయములు గల అన్ని పార్టీల వారున్ను కూడా యీ వివాద వెంటనే పరిష్కరింపబడవలెనని మనపూర్వకముగా కోరుకున్నట్లు వారు చేస్తున్న ప్రకటనల వల్ల మిక్కిలి స్పష్టంగా తెలుస్తూనేవుంది. ఒక్క ఆశాకిరణము మాత్రమే కనబడుతూవున్నా కూడా అది అంతరించిపోకుండా చేయవలసిన మిక్కిలి గొప్ప బాధ్యత బ్రిటిషువారిమీద వున్నది. ఈ బాధ్యతకు తగినరీతిని బ్రిటిషువారు నడుచుకోకపోతే ప్రపంచములో బ్రిటనుదేశమున కిపుడున్న స్థానమునకే ముప్పుకలుగుతుంది.

కాంగ్రెసునాయకు లిప్పుడు భోగముల ననుభవిస్తున్నారు గనక వారు బైటలో వున్నారని సేననను. వారి స్వేచ్ఛమాత్రమే తొలగిపోయింది. వారితో యిప్పుడు మళ్లీ రాయబారములను జరుపుట సాధ్యము కాదు. "వారు శాసనోల్లంఘనమును విరమించినయెడల బ్రిటను దొరతనమువారు వారితో మళ్ళీ స్నేహభావముతో స్వేచ్ఛగా రాయబారాలను జరుపుతారు" అని బ్రిటను దొరతనమువారు వెంటనే వక ప్రకటనను చెయ్యవలెనని మేము నిష్కర్షగా వారితో నొక్కి చెబుతున్నాము. భారతీయులు యేమీ చేయనక్కరలేదని నా అభిప్రాయము కాదు. నిరాశవల్ల యిండియాలో యిప్పుడేర్పడిన పరిస్థితులలో యిండియాలో అన్నిపార్టీల నాయకులున్ను అధికమైన అవుదార్యమును చూపించవలెను. రెండు పార్టీలవారికిన్ని పరస్పర సహకార మేర్పడవలెను. భారతీయులలో లవలేశమైనా సమాధానభావము యింకా వుండగనే బ్రిటను దొరతనమువారు విశాల హృదయముతోను, వుదారభావముతోను, తమ ప్రయత్నమును కొనసాగిస్తూ వుండవలెను."

స్కింగూరు వెడ్డరు బరట్‌గారు (కన్సర్వేటివు)

బ్రిటనునుంచి చీనాలో చుంగుకింగు వెళ్లనున్న మిలిటరీ మిషనుకుచేరిన సభ్యుడు స్కింగూరు వెడ్డరు బరట్‌గారు అటుపిమ్మట సభలో యీలాగు చెప్పారు.

"నిన్న నీసభలో చర్చిలుగారు చేసిన వుపన్యాసములో సంగ్రహముగా అన్ని ముఖ్యవిషయములను కూడా తెలియజేశారు. దానిని వినుటవల్ల నాకధికమైన మనశ్శాంతి కలిగింది. పాలితదేశములలోని ప్రజలలో యేదో ఒక పార్టీవారు మాత్రమే శత్రువులు ఆదేశములో ప్రవేశించుటకు అవకాశమును కలిగించదగిన పనులను జరిపేయెడల ప్రజాప్రభుత్వవిధానమును పూర్తిగా అనుసరిస్తున్న ప్రభుత్వముకూడా అందుకు అంగీకరించవలదు. ఇండియాదొరతనము వారిప్పుడత్యధికమైన వోరిమిని, శాంతిని చూపించారు. ఇండియాలో ప్రజలందరూ కూడా శాసనోల్లంఘనమును జరిపిన యెడల శత్రుదేశాల సైన్యములకు మిక్కిలి గొప్ప సదుపాయము కలుగుతుంది. ఇది ఒక్కటే దీనివల్ల కలిగే ఫలితము. బ్రిటను దేశములోని ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది యిటువంటిస్థితిలో వుదాసీనులుగా వుండినను లేక శాసనోల్లంఘనమునుతమించినను యిండియాలో కలుగగల ఫలితమును గురించి యిప్పుడు దొరతనమువారిని ఆక్షేపిస్తున్నవారందరున్ను బాగా ఆలోచించవలెను. ఇప్పుడు యిండియాలో ప్రభుత్వమునకు మిక్కిలి ప్రతికూలురుగా వున్నవారి విషయములో కూడా యిండియాదొరతనమువా రత్యధికమైన సహనమునే చూపుతున్నారు. బ్రిటను దొరతనమువారు గాని, మరే దొరతనమువారు గాని యింతటి సహనమును చూపియుండలేదు. ఒకపార్టీవారెంతో అవిశ్రాంతముగా ప్రవర్తించినా కూడా దొరతనమువారా పార్టీపట్ల సహనమును చూపవలసిందే కాని, కాంగ్రెసుపార్టీవారు రాజకీయముగా అవలంబించిన యుక్తులు యిండియాకు శీఘ్రముగా స్వపరిపాలనము లభించుటకు కూడా నిరోధకములుగానే వున్నాయి గనుక యిప్పుడు తగిన చర్యను జరుపక తప్పదు."

జార్జి రిడ్లీగారు (లేబరుపార్టీ)

బ్రిటిషు లేబరుపార్టీకి చేరిన జార్జి రిడ్లీగారటుతరువాత యీలాగు చెప్పారు.

"నేను గ్రీనువుడుగారితో యేకీభవిస్తున్నాను. ఇప్పుడు బ్రిటను దొరతనమువారి మీదను, యిండియా దొరతనమువారిమీదను మిక్కిలి గొప్పబాధ్యత యేర్పడ్డది. 'ఇండియాకు తగిన రాజ్యాంగవిధానమును నిర్ధరించుటకు భారతీయులకు హక్కుకలదు' అని బ్రిటను దొరతనమువారిప్పుడు మిక్కిలి స్పష్టముగా ప్రకటించారని వైటుపేపరు చదివేవారి కందరికిన్ని మిక్కిలి స్పష్టముగానే తెలుస్తుంది. దీనికి బ్రిటను దేశములోని ప్రజలు కూడా అంగీకరించారు. వైటుపేపరులోని సూచనలను యిండియాలో అన్నిమతములవారున్ను ఆమోదించినయెడల యుద్ధము ముగిసినమ్మట బ్రిటనుతోను, స్వాతంత్ర్యముగల అన్ని డొమినియనులతోను సమానమైన స్థానము యిండియాకుకూడా కలుగుతుంది. కామనువెల్తు నుంచి విడిపోవుటకు కూడా హక్కు కలుగుతుంది. కాని యిండియా విషయములో బ్రిటను దొరతనమువా రవలంబించినపద్ధతి యొక్క ప్రాముఖ్యతను దాని ఘనతను విదేశాలవారు పూర్తిగా తెలుసుకోలేదని నేను నట్టిగా నమ్ముతున్నాను. వీటినిభారతీయులున్ను, యితర దేశాలవారున్ను మిక్కిలి బాగుగా తెలుసుకోగలుగుటకు బ్రిటను దొరతనమువారు జరుపుతున్న యేర్పాటులను యింకా సభలో వెల్లడించవలెనని యిండియామంత్రి అమెరికారిని నేను కోరుతున్నాను. గత 30 యేళ్లనుండి యిండియా రాజనీయములలో బ్రిటను దొరతనము మిక్కిలి గొప్పమార్పులను చేశారనుట నిర్వివాదాంశము. అంతకు పూర్వము సామ్రాజ్యపద్ధతినే మనము ఇండికూను పరిపాలిస్తువుంటిమి. దానినే కొనసాగించవలెనికూడా మనము కోరుకూవుంటిమి. ఇప్పుడు మనమీలాగు కోరడము లేదు. "సంపూర్ణ స్వాతంత్ర్యమును నేడే భారతీయులకిచ్చుటకు మనమిప్పుడు సిద్ధము గావున్నాము. మా సూచనలను వారే తిరస్కరిస్తున్నారు." అనే విషయమును అన్ని పక్షాలవారికిన్ని మనము వెంటనే స్పష్టముగా తెలియజేయవలెను. ఈ సూచనలను యిప్పుడేర్పడిన విషమపరిస్థితులలో సైనా యిండియాలో వివిధ మతములవా రామోదించినయెడల ఈచిక్కులన్ని వెంటనే తొలగకపోయినప్పటికిన్ని కొంతవరకు శాంతి ఏర్పడుతుందనే నేను నమ్ముతున్నాను. ఇండియాలో శాంతి క్రమముల నేర్పరుచుటకు భారతీయులలో చాలామంది స్త్రీలూ పురుషులూ కూడా యిపుడు గట్టి ప్రయత్నమును చేస్తున్నారు. వారికి మనము సర్వవిధములా తోడ్పడవలెను. ఇండియాలో గాంధిగారి నాయకత్వముపట్ల చాలామందికి విరక్తి కలిగింది. హిందూముస్లిం కాంగ్రెసుపార్టీల వివాదం వల్ల కూడా చెక్కుచిట్టమంది కి విసుగు పుట్టింది. ఇండియాలో కొత్త నాయకులు యేర్పడవలెనని మిక్కిలి హెచ్చుమంది కోరుకున్నారు. చర్చిలుగారి వుపన్యాసము వల్ల యీ సభలో చాలామంది సభ్యులకు అసంతృప్తి కలిగివుంటుంది. గాని నిజమును వెల్లడించకపోవుటకంటె దానిని మోటుగా చెప్పుటయే చాలా మంచిదని తోస్తుంది. "వైటుపేపరులోని సూచనలు రద్దుకాలేదు. కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును విరమిస్తే మళ్లీ రాయబారములు జరుపబడును. మిత్రమండలికి జయము కలిగితేనేగాని వీటిని ఆచరణలో పెట్టుటకు వీలుండదు. అని యిప్పుడు బ్రిటను దొరతనమువారు మరియొకసారి మిక్కిలి స్పష్టముగా ప్రకటించవలెను."

జరల్డు పామరుగారు

క్రిప్సుగారితోకూడా ఇండియాకు వెళ్లిన జరల్డుపామరు (కన్సర్వేటివు) గారటు విమ్మట యీలాగు చెప్పారు. నా స్వంత బాధ్యతమీదనే నేనిప్పుడు మాట్లాడుతున్నాను. సమ్మతిధానమును కుదర్చవలెనని కాంగ్రెసు నాయకులలో కొందరుకూడా ప్రయత్నము చేస్తూనేవున్నారు. ఇండియాలో గాంధిగారి అధికారప్రతిష్ఠలు పూర్తిగ తగ్గిపోయాయి. వాటిని మళ్ళీ బదయుటకే గాంధిగారిప్పుడు మళ్ళీ యీ యెత్తువత్తారు.

లేబరుపార్టీ సభ్యులు ముగ్గురు చర్చిలుగారివుపన్యాసము నిరసించుట

లేబరుపార్టీకి చేరిన సోరెనసెను, అమ్మను, ఎస్. వోజేనుగార్లు ముగ్గురున్నుకూడా చర్చిలుగారి వుపన్యాసమును నిరసించారు.

"ట్రకురెంటు—స్వాధుబకిలింగ్, డాముయువరు అయిసుయిములోను" అనే అతిపరుషమైన పదములను మొదటివా రిద్దరున్ను వుపయోగించారు.

"బాధ్యతా విరహితము, సర్వనాశకము" అని ఎస్. వోజేనుగా రన్నారు.

లూయిడ్రిబ్బింగుగారు-ఇండిపెండెంటు

"మిత్రమండలివారి సహాయమును ముఖ్యముగా చీనా రష్యాదేశములవారి సహకారముతో వారి సలహాప్రకారము బ్రిటను దొరతనమువారు వెంటనే పరస్పర అవిశ్వాసము యింకా అధికము కాకపూర్వమే మళ్లీ భారతనాయకులతో రాయబారము లను జరుపవలెను. ఈ మార్గము తప్ప మరియొక మార్గము లేనేలేదు." అని లూయిడ్రిబ్బింగుగారు చెప్పారు.

అంతటితో చర్చముగిసింది. తరువాత అమెరికాగారు మాట్లాడారు.

"అమెరికాగారు కట్టకుపట చేసిన వుపన్యాసమువల్ల పార్లమెంటు వారికిన్ని బ్రిటనుదేశీయుల కంటికిన్ని యిండియా దేశీయుల కున్ను కూడా అధికమైన ఆశ కలుగుతుంది. ఇండియాలో యిప్పుడు సమాధానముకొరకు కొత్తగా ప్రయత్నము చేస్తున్నవారందరున్ను అమెరికాగారికి కృతజ్ఞులుగా వుండగలరు." అని యిండిపెండెంటు హోర్నేగారు చెప్పారు

అంతటితో సెలవు లాభరువరకు పార్లమెంటు వాయిదాచబడెను.

విలాసవటి

(నిగ్రహశక్తికి)

వృద్ధాప్యమువలనగ



లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తిణుకు పో॥ గోదావరి.

అజీర్ణము శక్తిని తగ్గించును

ఆహారము సరిగా జీర్ణమైననే తప్ప అది మీపు కావలసిన శక్తి, బలములను ఒసంగజాలదు. పులిత్రేణుపులు, తలనొప్పి, పైత్యము, వాతము, విరేచనబద్ధము మున్నగునవి అజీర్ణలక్షణములు. అవి అట్టి అజీర్తికి ముఖ్యకారణమును సూచించును..... కడుపులో ఆమ్లాధిక్యత.

మీఆహారము సరిగా జీర్ణమై మీ కవసరమగు శక్తి నొసంగవలెనన్న అజీర్తి లక్షణములు కనుపించినవెంటనే రెండుచంచాల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's Milk of Magnesia) తీసుకొనుడు. లేక రెండు ఫిలిప్సు బిళ్లలైనను తీసుకొనవచ్చును. వెంటనే అజీర్తి లక్షణము లంతరించును. ఫిలిప్సు వాటి కారణమైన — ఆమ్లాధిక్యతను — నిర్మూలించును. వెంటనే మీ కడుపు ఆహారమును చక్కగా జీర్ణముచేసుకొని, మీకు కావలసినంత శక్తినిచ్చును.

ఫిలిప్సు నెమ్మదైన విరేచనకారికూడ అగుటచే మీ కడుపును శుభ్రపరచి, విషతుల్యములైన చెడుపదార్థములను తొలగించును.

ఇంటివాడుకకు ద్రవరూపమునను, జేబులో తీసుకొనిపోవునట్లు బిళ్లలుగను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's Milk of Magnesia) అందరు మంచి కెమిస్టులు, వర్తకులవద్దను దొరకును. M-35-V.

శరీరమునకు సంబంధించిన విధులను ప్రతిరోజు సక్రమముగా నిర్వర్తించినయెడల ఆరోగ్యము బాగుగా నుండునని ప్రజలు తలంతురు. కాని ఆరోజులు గడచిపోయినవి. మానవుడు ఘోరించు ఆహారములో నుండు సత్తువ, తాను పగలెల్ల పడ్డశ్రమ, ఆందోళనవలన కల్గిన బడలికను పోగొట్టగలంతే బలవర్ధకమైనదిగాను.

కృశించిపోకుండుటకు, వైవాహికజీవితములోని ఆనందమును పూర్తిగా అనుభవించుటకు "నిక్సోల్"ను వాడుడు.

"నిక్సోల్" స్త్రీలకొరకుగూడ తయారు చేయబడి ఆదేశములు, ఆజీమోస్తరు ప్యాకింగులలో అమ్మబడుచున్నది. దీనిని గర్భధారణకాలమందు, ప్రసవానంతరముగూడ వాడవచ్చును.

పెద్దసైజు రు. 8, చిన్నసైజు రు. 3.4. పోస్టేజి అదనము.

త్వరితముగా ఆద్భుతఫలముల నిచ్చుటకు 'ప్రత్యేక నిక్సోల్' బహు ప్రశస్తమయినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

NASH & ELLIS,
Prospect Chamber ANNEXE,
FORT, BOMBAY.

ఉత్తరహిందూస్థానం పరిస్థితులు

బొంబాయిలో సౌమ్యస్థితి

6 మిల్లులు మూసియున్నవి

బొంబాయి, సెప్టెంబరు 11:—

బొంబాయి రాష్ట్రమంతటను యీ వారపరిస్థితులు శాంతంగా నుండెను.

కొలాబా జిల్లాలో సెప్టెంబరు 10 వ తేదీని జనసమూహము పోలీసులను, యితర ఉద్యోగులను ఎదిరించి ఒక కరణమును 10 పోలీసులను గాయపరచిరి. వీరికి సహాయార్థము సేనలు పంపబడెను.

నందర్బారులో సెప్టెంబరు 9 వ తేదీన నొక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కత్తితో పొడువబడెను. జనసమూహమును చెదరగొట్టుటకు పోలీసులు తుపాకులు ప్రేల్చవలసి వచ్చెను. 4 గురు చనిపోయిరి. 15 మందికి గాయాలు కలిగెను.

నగరములో యీవారము 6 టెక్సుటైల్సు మిల్లులు మూసియుండెను. ఒకమిల్లు మాత్రం ఉదయమున పని చేసెనుగాని మధ్యాహ్నం పనివారు రాకపోవుటచే అది కూడా మూయబడెనని తెలుపబడుచున్నది.

విద్యాసంస్థలలో హాజరగు చున్న విద్యార్థుల సంఖ్య తక్కువగనే యున్నది. ఒక విద్యార్థి పిడిబ్లాము వాణిజ్య కళాశాల ముందర అరెస్టు చేయబడెను.

గిర్గాం కల్బదేవి ప్రాంతాలలో ట్రాము, బస్సుల రాకపోకలు యీవారమల్లీ ప్రారంభింపబడెను.

అహ్మదాబాదులో 9 మంది అరెస్టు

అహ్మదాబాదు, సెప్టెంబరు 11:—

25 మంది బాలికలు యీవారమ్ ఊరేగింపు జరుప యత్నించిరి. పోలీసులను చూడగానే చెదిరిపోయిరి.

'సుజరాత్ సమాచార్' పత్రిక సంపాదకుడు శ్రీ ఇంద్రవదన్ తాకూరుగారు నేడు అరెస్టు చేయబడిరి. ఇంకా 8 మందిని కూడా పోలీసులు అరెస్టు చేసిరి.

పూనాలో విద్యార్థులకుశిక్షలు

పూనా, సెప్టెంబరు 11:—

ప్రభుత్వ నిషేధపు టుత్తరువులను అతిక్రమించినందుకు అరెస్టు చేయబడిన వారిలో మొత్తంమీద 36 మంది కేసులను అడిషనలు నగరమేజిస్ట్రేటు నేడు విచారణ చేసి పలుశిక్షలను విధించెను. శిక్షింపబడిన వారిలో 3 స్త్రీలు కలరు.

ఊరేగింపులు జరిగినందుకు 3 విద్యార్థులకు చెరో 6 నెలల శిక్ష రూ 100 జరిమానా ప్రత్యామ్నాయంగా మరి 2 నెలల శిక్ష; తతిమ 28 మంది విద్యార్థులకు చెరో 3 నెలల శిక్ష విధింపబడెను.

ఆక్షేపణీయమగు కరపత్రాలు పంచిన నేరమునకు అరెస్టు చేయబడిన 3 స్త్రీలలో శ్రీమతి లక్ష్మిబాయి పతర్కరు, శ్రీమతి లక్ష్మీబాయి సైద్యా అనువారికి 6 మాసాల విడిఖైదు, శ్రీమతి సుశీలా బాయి పోర్వాల్ గారికి 3 మాసాల విడిఖైదు విధింపబడెను. ఆక్షేపణీయమైన వాఙ్మయమును ఉంచుకొనియుండిన నేరమునకై యిద్దరు విద్యార్థులకు, చెరో 9 మాసాల కఠినశిక్ష ఒసగబడెను.

బెంగాలు:

రెండుగ్రామాలపై రూ. 20 వేల జరిమానా

కలకత్తా, సెప్టెంబరు 10:—

కళాతుకతి, రహమత్పూరు గ్రామాలపై రూ. 20 వేల సామూహికజరిమానాను బెంగాలు గవర్నరు విధించెను.

కాలేజీలు పాఠశాలల విద్యార్థులు రాజకీయ కారణాలవల్ల యీ నోటీసుకు అనంతరం ఎవరేగాని తమతరగతులకు గైరుహాజరయినయెడల అట్టివారు తమ ఉపకార వేతనాలు స్టైఫెండులమొత్తాలు గోల్పోవవలసియుండునని బెంగాలుప్రభుత్వం ఉత్తరువు చేసియున్నట్లు పత్రికాప్రకటన తెలుపుచున్నది.

కలకత్తాలో సౌమ్యస్థితి

కలకత్తాలో పలుప్రదేశాలలోను పరిస్థితి క్రమస్థితికి వస్తున్నది.

అలీపూరులో మూడు రోజులక్రిందట పోలీసుస్టేషను పోస్టాఫీసు తనులపెట్టెనందుకు 47 మంది అరెస్టు చేయబడిరి.

కలకత్తాలో అరెస్టులు

పోలీసులు నేడు కొన్ని స్థలాలను సోదాచేసి సుమారు 6 మందిని దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేసిరి.

ప్రధాని విజ్ఞప్తి

బెంగాలు ప్రధాని ఏ. కే. ఫజులుల్‌హక్ గారు ఫక్కా రేడియో స్టేషనునుండి ప్రస్తుత రాజకీయపరిస్థితినిగూర్చి మాట్లాడుతూ జాగ్రత్త కార్యములను చేయవద్దని తన దేశీయులకు విన్నవించిరి. అల్లరులు జరుగునెడల వాటికి బాధ్యులగువారిని ప్రభుత్వం దండింపక తప్పదని వారు హెచ్చరించిరి.

పోలీసుకాల్పులవల్ల ముగ్గురు మరణించుట

శిలిగురి, సెప్టెంబరు 10:—

దౌర్జన్యమునకు గడంగిన జనసమూహంమీద నిన్న పోలీసులు తుపాకులు ప్రేల్చవలసివచ్చినపుడు ముగ్గురు మరణించుటయు సుమారు 12 మంది గాయపడుటయు సంభవించెను. ఈ జనసమూహం పోలీసుస్టేషనుపై దాడిగావించి రాళ్లు యిటికలు రువ్విరి. శిలిగురిలో ఎట్టి సమావేశాలు జరుగకూడదని డిప్యుటీ కమిషనరు నిషేధించెను.

స్థానిక కాంగ్రెసు అధ్యక్షుడు మరొక కాంగ్రెసువాది అరెస్టుచేయబడిరి.

సంయుక్తరాష్ట్రం

కాన్పూరులో అరెస్టులు

కాన్పూరు, సెప్టెంబరు 11:—

హాటియాలో నేడుదయమున అంగళ్లను మూయించుటకు యత్నించినందుకు 5 గురిని పోలీసులు అరెస్టుచేసిరి.

గవర్నమెంటు గుర్రపు జీనుల ఫ్యాక్టరి పనివాడు సోమేశ్వరుఅను నతనిని పోలీసులు అరెస్టుచేసిరి.

కాంగ్రెసువాదులకు శిక్షలు

ప్రభుత్వోద్యోగులు తమ పనులు చేయరాదని బోధించిన నేరమునకై శ్రీఛోటేసింగు, శ్రీ ఎస్. దులారీ, మరి 3 కాంగ్రెసువారులకు చెరో 1 సం॥ కఠినశిక్ష విధింపబడెను.

అల్మోరాలో శిక్షలు

అల్మోరా, సెప్టెంబరు 11:—

అక్రమపు సంఘ సభ్యులుగా నుండిన నేరమునకై 8 మందికి చెరో 6 మాసాల శిక్ష రూ. 20 నుండి 100 వరకు జరిమానాలు నిన్న సాయంత్రం విధింపబడెను.

ఆగస్టు 10 తేదిని హర్తాలు ఆచరించిన 5 అంగళ్ళవారికి రూ 25 నుండి 50 వరకు జరిమానాలు విధింపబడెను. ఒక అంగడివానికి 6 మాసాల శిక్షయు, జరిమానాయు విధింపబడెను.

బీహారు

కర్ఫ్యూ ఉత్తరువు పొడిగింపబడుట

పాట్నా, సెప్టెంబరు 11:—

కర్ఫ్యూ ఉత్తరువు సెప్టెంబరు 10 నుండి మరి రెండు నెలలవరకు పొడిగింపబడెను. ఒక నెలవరకు మసీదులకు వెళ్లే ముస్లిములు రాత్రి 10 గంటలవరకు పోవుటకు యీఉత్తరువులో అనుమతింపబడెను. మహాబాదు జిల్లా సహరాన్ ప్రాంతమున యింకా కల్లోల స్థితి కలదు. తతిమతోట్ల పరిస్థితులు శాంతంగా నున్నవి.- అని నిన్నరాత్రి వెలువడిన ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

సింధురాష్ట్రం

కరాచిలో అరెస్టులు

కరాచి, సెప్టెంబరు 11:—

ప్రభాత్ ఫేరీలు వెనుకటి రెండురోజులలోకంటె యీవారమ్ కొంత తక్కువగా జరిగెను. ఒకదానిని చెదరగొట్టి 30 మందిని నిర్బంధించిరి.

ఖైర్పూరుసంస్థాన ప్రజామండలినియంత్రి హస్సానంద్ ఘనుమల్ గారు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

ఈవారముప్రారంభములో పవాబ్ సంస్థానమందు 15 మంది - వారిలో 5 గురు స్త్రీలు అరెస్టుచేయబడినట్లు వార్త తెలుపుచున్నది.

బెంగ్లూరులో పికెటింగు

బెంగ్లూరు, సెప్టెం 11:—

ఈవారమ్ బెంగ్లూరులో పికెటింగుచేసినందుకు మరి 13 మంది విద్యార్థులు అరెస్టు చేయబడిరి.

సంపాదకులకు బెయిలు నిరాకరణ

దేశరక్షణ నిబంధనల క్రింద సెప్టెంబరు 8వ తేదీ రాత్రి బెంగ్లూరులో అరెస్టుచేయబడిన సంపాదకుల తరఫున దాఖలుచేసిన బెయిలు దరఖాస్తును నగర మేజిస్ట్రేటు యీ వారమ్ మధ్యాహ్నం నిరాకరించెను. వారిపై కేసును అక్టోబరు 16 వ తేదీకి మేజిస్ట్రేటు వాయిదా వేసెను.

పత్రికలు కొత్త డిక్లరేషను నొసగుట

నాలుగు దినపత్రికల సంపాదకులు అరెస్టు చేయబడినందున జిల్లామేజిస్ట్రేటు ఎదుట శ్రీ హెచ్. యస్. మంగళ్యగారు "విశ్వకర్నాటక్" పత్రిక సంపాదకుడుగను, శ్రీ ఆర్. యస్ నారాయణస్ గారు తాయినాడు డెయిలీ న్యూస్ పత్రికల సంపాదకుడుగను, శ్రీ కె. జీవనరావుగారు జనవాణి సంపాదకుడుగను కొత్తగా డిక్లరేషను నొసగిరి. (అ. ప్రె.)

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు

పెషావరు, సెప్టెంబరు 11:—

ప్రస్తుతరాజకీయపరిస్థితిని భవిష్యత్కార్యక్రమమునుగూర్చి ఆలోచించుటకు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు రేపు సర్దార్యాబ్‌లో రెడ్‌షర్టులను కలిసికొంటారు.

శోచనీయ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

కాంగ్రెసు ప్రకటించుననియు ప్రధాని చెప్పినమాటలకు నవ్వువచ్చుచున్నది. దేశము నందలి జనసామాన్యములో కాంగ్రెసు, ముఖ్యముగా గాంధిమహాత్ముడికి గొప్ప పలుకుబడి కలదు. ఈ విషయమును కప్పిపుచ్చుటవలన ప్రయోజనములేదు. సంస్థానముల యందలి 9½ కోట్ల ప్రజలు కాంగ్రెసు పలుకుబడి క్రింద లేరనిగాని, కాంగ్రెసుకు విరుద్ధముగా నున్నారనిగాని యనుట నిజము కాదు. ముఖ్యసంస్థానము లన్నిటియందును 'స్టేట్ కాంగ్రెస్' ప్రతిష్ఠాపనలు కలవు. ఈవిధముగానే, ముస్లిమ్‌లీగ్ సిద్ధాంతములు మనకెంత యిష్టములేకపోయినను, లీసకు భారతమహమ్మదీయులలో గొప్ప పలుకుబడి కలదనుట నిస్సంశయము. భారతదేశము నందలి బరోపీయ నిరంకుశాధికారుల యిష్టము చొప్పున ప్రధాని ఈ విధముగా చెప్పుచున్నచో ఆయనను సదరు నిరంకుశాధికారులు తప్పుత్రోవలలో పెట్టిరని చెప్పవలెను. కొన్ని సందర్భములలో మౌనమే ఉత్తమమని ప్రధాని మరిచిపోయెను.

అజ్ఞానయుతము, అహంభావయుతమగు ఉపన్యాసము

కలకత్తా, సెప్టెంబరు 11:—

అ. భా. ఆజాద్ మహాసభ స్థాయిసంఘ సభ్యుడగు ప్రొఫెసరు హుమయూన్ కబీరు గారు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

బ్రిటిషు - భారతదేశ సంబంధములు అనుకూలముగా నుండవలసినచో, ప్రజాప్రతినిధిప్రభుత్వము, నాగరికత వర్ధిల్లవలసినచో చర్చిలు, ఎమెరీ మున్నగువారును వారి సిద్ధాంతములును ఆంగ్ల ప్రజాహితజీవనమునుండి తుడిచివేయబడవలెను.

అహంభావపూరితమును, అజ్ఞానయుతమగు విన్‌స్టన్ చర్చిలుగారి ఉపన్యాసము, ఆయన పూర్వచరిత్ర తెలిసిన వారికెవ్వరికి ఆశ్చర్యము కలిగింపదు. అతిగా వారువారి నాయకత్వమువలన యెంతఅనర్థము వాటిల్లినను, బ్రిటిష్‌ప్రజలు మగటిమిగల వారగుటచే 1940 సం॥లో వారికి నాశముతప్పెను. చర్చిలును తీసివేసి, గ్రోత్వానిని పెట్టరచో మహానర్థము వాటిల్లును. గోడమీది వ్రాతను ఆయన చూడలేకున్నాడు. పతనమునకు, వినాశమునకు ఆయన త్రోవజూపుచున్నాడు. స్వార్థములకును, ప్రత్యేకాధికారములకును ప్రాకులాడువారిని పెంటపొగులో పారవేతురను విషయమును ఆయన గ్రహింపజాలకున్నాడు. ఇంత అనర్థదాయకమగు ఉపన్యాసమెన్నడును గావింపబడియుండలేదు.

నిజస్థితులను చర్చిలు గ్రహింపలేదు

బొంబాయి, సెప్టెంబరు 11:—

భారత శాసనసభ్యుడును, అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు కార్యదర్శియు నగు శ్రీ ఎన్. ఎమ్. జోషీగారి క్రింది ప్రకటన గావించిరి:—

భారతదేశము నందలి నిజస్థితులను గుర్తింపకుండ చర్చిలుగారు ఉపన్యాసము గావించిరి. ప్రజల దౌర్జన్యమునకు కాంగ్రెసువారు బాధ్యులని చర్చిలుగారు చెప్పుచున్నారు. కాని గాంధిమహాత్ముని, ఇతర కాంగ్రెసు నాయకులను అరెస్టుచేసిన తరువాత ఈ అల్లరులు జరిగెనను విషయమును ఆయన మరచుచున్నాడు. ప్రస్తుతసమయమున దేశరక్షణమునకై ప్రజల హృదయ పూర్వకమగు తోడ్పాటు పొందుట ప్రభుత్వమువారి ప్రధానోద్దేశ్యమను మాట ఆయన మరచెను. కాంగ్రెసును అణచివేయు ప్రయత్నమునందు ప్రభుత్వమువారికి జయముకలిగినను, ప్రజలను తమవైపు త్రిప్పుకొను ప్రధానోద్దేశ్యము నెరవేరదు. ముస్లిములు, నిమ్నజాతులు కాంగ్రెసు అభిమానులు కారనుటవల్ల, ఈ తరగతులు ప్రభుత్వమువారి కనుకూలముగా నున్నారని అర్థముకాదు. యుద్ధప్రయత్నమునందు దేశమంతయు కలిసి పనిచేయవలసినచో నిజమైన అధికారమును ప్రజల హస్తగతము చేయవలెనని కాంగ్రెసుతోబాటు ముస్లిమ్‌లీగు హిందూమహాసభ విరువారనసేల యావద్భారతదేశము కోరుచున్నదను విషయమును చర్చిలుగారు మరచుచున్నారు. చర్చిలు ఉపన్యాసమువల్ల ఆశ కలుగకపోగా, నిరాశ కలుగుచున్నది.

'భారతీయుల కోర్కెలను అంగీకరింపరు'

బొంబాయి మాజీమంత్రి కే. ఎమ్. మున్షీగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:-

చర్చిలు యిట్టి ఉపన్యాసము చేయునని మనము ఊహించియే యుంటిమి. భారతీయుల ఆశయములను, కోర్కెలను అంగీకరించు ఉద్దేశ్యము యిచ్చివరకు గాని, ఇప్పుడు గాని బ్రిటిషువారికి లేదు. ఇందువలన బ్రిటిషు - భారతసంబంధములకు చాలహాని కలుగును. ఇందుకు భారతీయులు బాధ్యులు కాజాలరు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. సి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

సంభోగరత్నావళి (తెలుగు)

శుద్ధదస్తము ధాతుపుష్టి ఇంద్రియశుద్ధి రతిసమయము పైపూతలు 1-0-0, పోస్టుఖర్చు ఇంటిమీద అనేక చిత్రములు అనుపద మొగములు గల గ్రంథము 100 పేజీలు గలది. స్త్రీసంయోగం పరమోత్సవం పిర్యకత్తి అనుపద చిత్రములు రు. 0-7-0.

రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కార్వేటినగరం (చిత్తూరుజిల్లా).

ఎ. టోష్ అండ్ సన్స్ : : కలకత్తా.

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

ఆదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నా మీద ఆతనికి కరుణ గలిగినది. నేను ఆతనికి నా దేహస్థితిని పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్లే మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారుచేసి, ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యింద్రియ స్కలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పిన విధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు త్రేగుచేసుకొనశక్తి గలిగెను కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే యిది ఒక దివ్యౌషధమని ఋజువయ్యెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు నేర్పలేదు. ముసలివారు ఉపయోగింపతగినది. విదేశ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలయును.

గ్యారంటి:—ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:-నరముల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

డాక్టర్ శ్యామారావు, మద్రాసు:—నరములబలహీనతచే బాధపడుచున్న ఒకరోగికి మీ ధాతుపుష్టిమాత్రలను వాడి, అవి మిక్కిలి గుణవంతమైనవిగా తెలుసుకొంటిని. ఆరోగికి మిక్కిలి తృప్తికరముగా నయమైనది.

మేనేజరు, మైమ్యాగజైను, మద్రాసు:—నేను బాటాలలోని డర్-యుల్-షాఫా గోలియన్ కార్యస్థానమును చూచి సంతసించితిని. వేలకొలదిగా యోగ్యతాపత్రములను చూచితిని.

డాక్టర్ ఎస్. కే. యిమాం, మున్సైనాబాద్:—ఈ ఔషధము పోయిన ధాతుపుష్టిని తిరిగి చేకూర్చును.

డి. డబ్లియు. నారిస్‌గారు, పూనా:—ఈ ఔషధము, ప్రశస్తమయినదిగా కనుగొనబడినది.

హకీం అండ్ వైద్, పిటి. ఎ. డి. శర్మ, బిలాట్ పరీఫ్:—సుఖరతనపుచేష్టలవలన కలిగిన సంకటములకు యీ ఔషధము గ్యారంటీయైన నివారిణి. ఈ ఋతువు ఆఋతువను విచక్షణలేకుండ యెప్పుడు వాడవచ్చును.

హకీం ఎ. వాహ్, ఖాన్, జహాంగిరాబాదు:—అతిమూత్రవ్యాధిష్ఠి ధాతుపుష్టిలోపమునకు మీ ఔషధము అద్భుతముగా పనిచేయును.

కె. ఎల్. గుప్తాగారు, బి. ఏ., కరాచీ:—ఈ ఔషధము నా తూకమును హెచ్చించినది. ఇది మంచి రక్తమును వృద్ధిచేయును.

వివరములకు:—మానేజరు : The Manager,
DARUL - SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA. PUNJAB.
దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.



మీ పోస్టాఫీసువద్ద పొందనవచ్చును. ప్రతి రు. 10 లకు రు. 3/9 ల లాభం

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

గర్భ నిరోధకము, దంపతి-కలహ, పాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాస్త్రీయముగా అమ్మబడును రు. 4-4-0. శాస్త్రీయముగా 6 మాసములకు రు. 1-4-0 ప్రాసము, కులటమయిన ప్రసవము 24 గం॥లలో పూర్తిప్రాసము. వెల రు. 2-5-0. కాంట్రాక్టులకు విశేషము. వివరిస్తూ కూర్చు కరపత్రమును దూరుచు కాబులు యింగ్లీషులో వ్రాయుము.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri) Branch:70, CORNWALLIS ST, Calcutta.

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి
అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా ఆనాథి వించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్ 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచే ఫార్సుచేయబడినది. తారతమ్యగరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును
అన్నిచోట్లను మంచి కెమిస్టు వద్ద దొరకును.
DIAMELIN FOR DIABETES
లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పాండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.
అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డబ్బు మెయిలుకు, పోస్టుబాక్సు, నెం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

1 గంటలో యౌవనము
రమణవిలాసిని
ఇది ధారణశక్తిని వృద్ధిచేసి వివాహజీవితపు పూర్వపు సౌఖ్యమును కలిగించును.
వెల రు 1.
మదనమంజరి ఫార్మసి, 184 నైనాబజారు, మదరాసు.
ఏజంట్లు రామాండ్రి: ఈశ్వరదాస్ అండ్ కో,
,, ఫీమవరం: టి. నారాయణమూర్తి అండ్ సన్సు
,, ఆకివీడు: బాకరపర్తి వెంకటేశ్వర్లు.
,, మెలమండిలి:—పి. వి. కర్త అండ్ కో,

SELLER'S LOTUS HONEY
సెల్లర్సు లోటస్ హనీ
కంటిజ్వాలన్నింటికి, కాలరాళ్ళు, పైత్యము అమోఘమైన చికిత్స. కమిషన్ లందరివద్ద కొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత్త—సెల్లర్సునే కొనుడు.
స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

కోజోప్పులేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తు॥డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0
పి. శి. ఏ. అండు కంపెని, No. 2. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

నమ్మకమే
వ్యాపారవృద్ధికి వెన్నెముక.
బాంబే లైఫ్ అస్యూరెన్సు
కంపెనీ, లిమిటెడ్ వారు
సత్ప్రవర్తన
క్లెయిముల సత్వరపరిష్కారము
ధారాళమయిన షరతులు
దీర్ఘానుభవము
మంచి పెట్టుబడులు
వల్లనే లక్షలకొద్దీ ప్రజావిశ్వాసాన్ని చూరగొన్నారు.
బాంబే లైఫ్ పాలసీలవల్ల
ఇండియాలో ఏ. ఆర్. పి. పనివాళ్లతో సహా పౌరజనులకు, శత్రువిమానదాడి మొదలైన అపాయములకు పూర్తిరక్షణ యిస్తుంటే
ఇంకా "భయ మెందుకు?"
భీమా చేసుకోటానికి గాని ప్రతినిధిగా తీసుకొని పనిచేయుటానికి గాని మాతో సంప్రదిస్తే మీకు లాభకరంగా వుంటుంది.
మెసర్సు. కోచ్‌కార్ బ్రదర్సు, లిమిటెడ్.,
భారత సంస్థానములతో సహా దక్షిణ ఇండియాకు చీఫ్ ఏజంట్లు.
112, ఆది వెంకటాచలపతి అయ్యర్ వీధి,
శేవాపేట, సేలం.
లేదా యీ దిగువ రెండు ఆఫీసులలో నైనను సంప్రదింపుడు:—
ఉడిపి, మెంగుళూరు, కాలికట్.
త్రివాండ్రం, బెంగుళూరు సిటీ, బొంబాయి నెం 4.

నవరసిస్కు ఖాళీ

స్టాలినుగ్రాడుకు హెచ్చు ఉపద్రవము

శత్రువులు కొత్త సైన్యముల జేర్చిరి

మాస్కో, సెప్టెంబరు 11:—
నవరసిస్కును ఖాళీచేసినట్లు అధికారులు ప్రకటించిరి. అంతకుముందు వీధులలో పోరాటము జరిగెను. శత్రువులు యెంతో కష్టపడి సోవియటుసేనలను వెనుకకు నెట్టి కొన్ని వీధులను పట్టుకొనిరి. పట్నమంతయు శవములబడుతూ పొగతో చుట్టుకొనియున్నది. పట్టణ వాయవ్యప్రాంతముల పోరాటములో వేయిమంది జర్మను సైనికులు హతులైరి. తొమ్మిది టాంకులు నాశనమయ్యెను. అప్పుడు జర్మనులు క్రొత్త సైన్యములు దేర్చుకొని పట్నములో ముందుకు రాగల్గిరి. అడుగడుక్కు యింటింటికి పోరాటము జరిగెను. 24 గంటలున్ను నవరసిస్కు ఫిరంగుల మ్రోతతో దద్దరిల్లిపోయినది. ఈ మ్రోత యెన్నో మైళ్లమేరమునకు వినబడెను. ఎన్నిరోజులో పోరాడి తుదకు నవరసిస్కు ఖాళీచేయవలసివచ్చెను.

స్టాలినుగ్రాడుకు ఉపద్రవము

క్రొత్తగా జర్మను, ఇటాలియను డివిజన్ల అసంఖ్యాకంగా రావటముతో స్టాలినుగ్రాడుకు వెంటనే ఉపద్రవమేర్పడినట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. ముఖ్యంగా జర్మను విమానబలం యెక్కువైనది. సోవియటు రక్షణశ్రేణుల లోనికి చొచ్చుకొనిపోవుటలో నష్టము గట్టుచుండెను. స్టాలినుగ్రాడుకు నైఋతిగా మరొక గ్రామమును ఖాళీచేయవలసి వచ్చెను. పదమరగా సోవియటుసైన్యములు తీవ్రముగ రక్షించుచు పోరాడెను. శత్రువు టాంకులారు నాశనము జేయబడెను. నైఋతి పోరాటములో శత్రువుపైకి పెద్దటాంకులతో పదాతులతోరాగా సోవియటుసేనలు యెదురుతిరిగి 11 టాంకులను నాశనుచేసిరి. 5 వందలమంది జర్మనులను నంపిరి.

జర్మను సైన్యమును టాంకులను యెక్కువగజేర్చి స్టాలినుగ్రాడుపై యుద్ధముచేయుటతో చాల క్లిష్టపరిస్థితి యేర్పడ్డట్లు 'రెడ్ స్టారు' వ్రాయుచున్నది.

వరోనెజుకు దక్షిణంగా శత్రువుదాడి

వరోనెజుకు దక్షిణంగా డాను పశ్చిమతీరాన సోవియటు సైన్యములు చొచ్చుకొనిపోయి ప్రవేశించిన ప్రాంతమును యివతలభాగముతో సంబంధములేకుండ కోసికోయు నుద్దేశముతో గురువారము నాడు జర్మనుదాడి ప్రారంభమయ్యెను. 250 విమానములుపోయి రష్యను స్థావరములపై బాంబులువేసెను. ఫిరంగులనుపేల్చిరి. డానుపై కట్టిన వంతెన నాశనుజేయుటకు దానిపై బాంబులను కురిపించిరి. కాని నాశనుచేయలేకపోయిరి. సోవియటు సాయుధ బాంబులుపడుచున్నా యెప్పటి కష్టపడు మరమ్మతుల జేయుచుండిరి. సోవియటు సైన్యములకు కుడిపైపు ఒకగ్రామమును పట్టుకొన జర్మనులు ప్రయత్నించిరిగాని తిరుగగొట్టబడిరి. ఎడమపైపున అడవులలో యుద్ధము జరిగెను. అందు హంగేరియనులను తరిమివేసిరి. వారికి చాలనష్టము కలిగెను.

రిజావువద్ద సోవియటు తీవ్రదాడి

లండను, సెప్టెంబరు 11:—
రిజావువద్ద జర్మనుస్థావరములపై యితోధికం తీవ్రమైనదాడులను సోవియటు సేనలు జరిపినట్లు జర్మనుసేడియోలో జర్మను హాయికమాండు ప్రకటనను బ్రాడుకాస్టు చేసిరి. అక్కడ యుద్ధావసరములకు ముఖ్యముగా దుర్గస్థానం అని చేయబడిన దాన్నుండి ప్రాంతము దొన్నారులో చేతులుమారినటు ఆప్రకటనలో కలదు

టొబ్రుకుపైవిమానదాడి

మధ్యప్రాచ్యమున పహరాచర్యలు

కైరో, సెప్టెంబరు 11:—
నిన్న గురువారం రాత్రి టొబ్రుకుపై మిత్ర విమానదాడిజరిగెను. ఓడలు లేవుయం త్రములమీద బాంబులు వేసిరి. మంటలు ప్రేలుళ్లులేచెను. ఎలెసుబ్రిచద్ద విమానాలు దిగేచోటనుగూడా బాంబులు వేసిరి. టొబ్రుకు సోలుంతీరపు రోడ్డుపై బాంబులను వేసిరి. టొబ్రుకుకు పడమరగా వాడుకువ్యంగా పనిపైల్లలో బాంబులు పడుటంచేత నల్లని పొగ కనిపించెను. అక్కడి నూనెఉన్నదని అందు నల్ల అనుకోవలసి వచ్చెను.

సెప్టెంబరు 9, 10 తేదులలో విమాన పహరాచర్యలు జరిగినట్లు మధ్య ప్రాచ్య యుద్ధ ప్రకటనలో గలదు. ఉత్తరభాగములో శత్రుసేనలు మిత్రవిమానము నొకదానిని యెదుర్కొన జూచిరిగాని మరఫిరంగుల పేల్చిరి. నిన్న దక్షిణభాగమున మిత్రమండలి ఫిరంగులు పనిచేసెను. 9, 10 వ తేదులలో రాత్రి డెర్నాకు ఉత్తరముగా మిత్రమండలి విమానములు టార్పెడోలను తీసుకొని పోతూ శత్రువు వర్తకనావపై సూటిగా దెబ్బతీసెను. పెద్ద ప్రేలుడు వినబడెను. అపుడు ఆఓడ తునలబడుచున్నట్లు కనిపించినది.

డసెలుడార్ఫుపైదాడి

జర్మనీ ఇనుము ఉక్కు పాంత్రామికటాన్నినికిచిచ్చు

లండను, సెప్టెంబరు 11 —
నిన్నరాత్రి జర్మనీ ఇనుము ఉక్కు వారిశ్రామిక పట్నమగు డసెలుడార్ఫు మీదికిని జర్మనీ పశ్చిమభాగము మీదికిని మిత్రమండలి విమానములు పోయి నష్టము గలుగజేసినట్లు వైమానిక శాఖామంత్రివర్గ ప్రకటనలో గలదు. 31 బాంబరు విమానములు కనిపించుటలేదు. ఒకలక్ష చిచ్చు బాంబులను వేసి డసెలుడార్ఫు మతగలబెట్టిరి. ఇంతటి దాడి యెప్పుడును జరగలేదు. ఇదంతా ఒకగంటలోపుగానే జరిగెను. నిన్నరాత్రి జరిగినదాడి యిప్పటికిపదిరాత్రులనుంచి జరుగుచున్నవాటిలో అరోపెద్దదాడి ఇదివరలో జూలై 31న యీపట్నంపై దాడితో జర్మనీ ఉక్కు ఇనుపరిశ్రమకు చాలనష్టము గలిగెను.

చైనాయుద్ధం

జపాను స్థావరమువైదాడి

చుంకింగు, సెప్టెంబరు 11:—
చెకియాంగు రాష్ట్రానికి ముఖ్యపట్నమైన కిన్వావద్ద పరిస్థితిలో మార్పు యేమిన్నీ లేదని నేటిరాత్రి చైనాయుద్ధప్రకటనలో గలదు. చైనీయసేనలు హునాపే మధ్యరాష్ట్రంలో ఒక జపాను స్థావరముపై దాడి జరిపి మూడువందలు జపాను సేనలను చంపివేసిరి.

గుంటూరులో పంచదారకరువు

గుంటూరు, సెప్టెంబరు 6:—
కొన్నిదినములనుండి కావలసినంత పంచదార దొరకనందువలన యిచ్చటిప్రజలకు చాల యిబ్బందికలిగెను. కొన్నిదుకాణములలో పంచదార "స్టాకు" లేదన్నిదుకాణముల యజమానులు ప్రజలకు తెలియజేసిరి. నిన్న సాయంకాలము పంచదార వర్తకులకు ప్రభుత్వమువారు సప్లయి (రవాణా) చేసినందుకు కొనువారికి పంచదార ఒకవీశెకంటె ఎక్కువగా యిచ్చుటకు వీలులేదని వర్తకులు తెలియజేసిరి.

పంచదార సరిగా ఇతరప్రాంతములనుండి రవాణాకానందున యిబ్బంది కలుగుచున్నదని తెలియుచున్నది. స్వ. వి.))

మెడగాస్కరు

మూడు ముఖ్యస్థానముల ఆక్రమణ

పార్లమెంటులో చర్చిలు ప్రధాని ప్రకటన

లండను, సెప్టెంబరు 11:—
మెడగాస్కరు తీరంలో మూడు ముఖ్యస్థానములను యేమాత్రం ప్రతిఘటనం లేకుండానే ఆక్రమించినట్లు చర్చిలుగారు ప్రకటించిరి. ఈ ఆక్రమణలో ఉద్దేశం యీదీవి పశ్చిమతీరాన ఉన్న ప్రధానస్థావరాలను పట్టుకొని శత్రుజలాంతర్గాములు మొజాంబికుకాలవలో ఉన్న మిత్రమండలి ఓడలపై బడకుండ చేయుటకేయని యు వారు చెప్పిరి.

గురువారం ఉదయం మాజుంగా, మరొండావా, నాసిబీలను పట్టుకొనిరి. ఇంకను అంబోసిట్రాకు పోయే రోడ్డుమీద నున్న మహాహోమీదికిన్ని పోవుచున్నారు.

విచీవార్త

విచీ, సెప్టెంబరు 12:—
బ్రిటిషు సైన్యములు మడగాస్కరు ముఖ్యపట్నమైన టనరివోమీదికి పోతూ నిన్న ప్రొద్దుగూకేసరికి మాజుంగాకు 80 మైళ్లు దూరంలో ఉన్న మెవటనానా సమీపించినట్లు విచీకి వార్త వచ్చినది. ఇది టనరివోకు 160 మైళ్ల దూరంలో ఉంది. ఈ ఉదయం మెవటనానాకు తూర్పుగా కొద్ది మైళ్లమేరలో ఉన్న బెట్సిబోకా వద్ద యుద్ధం జరుగుచున్నది. మారండోవాకు దక్షిణంగా 230 మైళ్లదూరాన పడమటి తీరాన ఉన్న టులియరు శేవుకు ఆవలయీ ఉదయం యుద్ధనావలు గాన్పించెను అన్నిన్ని ఆ వార్తలో గలదు.

విచీకాబినెటు యీఉదయం మార్షలు పెటాను అధ్యక్షతను సమావేశమై మెడగాస్కరు పడమటితీరాన బ్రిటిషువారు కొత్తగాదిగటంగూర్చి కాలనీలమంత్రి బ్రెలీగారు చేసిన ప్రకటనను విరిరి.

లాలుగారు పత్రికాప్రతినిధులసభలో మాట్లాడుతూ మెడగాస్కరులో విచీసైన్యములు చాలాకొద్దిగా నున్నవని విచారమును దెల్పిరి.

మెడగాస్కరు గవర్నరుగా రొక ప్రకటనచేస్తూ యీదీవి పరిపాలకులు ఆక్సిసుకు యేమిన్నీ సహాయం చేయుటం లేదనిన్ని, జపాను జలాంతర్గాములు గాని, విమానవాహకనావలు గాని యేవిధమైన సహాయమును కోరలేదన్ని చెప్పిరి.

చెన్నరాష్ట్ర పరిస్థితి

కళింగపట్నంపోస్టాఫీసులూటీ

మదరాసు, సెప్టెంబరు 12:—
సెప్టెంబరు 10 వ తేదీ రాత్రి విశాఖపట్నం గ్రామమునందు పోస్టాఫీసు లూటీ చేసి రికార్డులు తునలబెట్టిరి.

11 వ తేది తెల్లవారిఝామున అనంతపురం కాలేజీలో కెమిస్ట్రీహాలు మంట పెట్టబడెను.

మదరాసుకు ఉత్తరమున 10 మైళ్ల దూరంలో మీంజూరునందు కొందరిపోకలు తునలబెట్ట బడినందున 100 రూపాయలు నష్టమేర్పడెను. ఇతర చోట్లనుండి మరేవి విశేషాలు లేవు అని మదరాసు ప్రభుత్వం ప్రకటించుచున్నది.

ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెసునాయకుల అరెస్టులు - శిక్షలు

శ్రీకాకుళం, సెప్టెంబరు 9:—
ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెసు మాజీఅధ్యక్షులు శ్రీ శాకుర రామకృష్ణారావుగారిని ప్రస్తుతం ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గరిమెళ్ల కుమారస్వామిగారిని ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెసు ఆర్డనెజింగు సెక్రటరీగారిని 5, 6 తేదీలలో పోలీసువారు అరెస్టుచేసి సోంపేటలో క్యాంపు చేసియున్న జాయింటు మేజస్ట్రేటు శ్రీ డి. జె. సి. క్రాఫ్ ఐ. సి. యస్. గారి వద్దకు విచారణకై గొంపోయిరి. ముగ్గురను మేజస్ట్రేటుగారు విచారించి రెండు రెండు సంవత్సరము కఠినశిక్షను విధించుచూ శ్రీ గరిమెళ్ల కుమారస్వామిగారికి (బి) క్లాసున్ను మిగతా యిద్దరకు (సి) క్లాసు నిచ్చిరి. పై ముగ్గురమీదను డిఫెన్సు ఆఫ్ యిండియా యాక్టు రూలు 38 (5) క్రింద ప్రభుత్వోద్యోగులకు తదితరులకు ప్రస్తుత రాజకీయోద్యమము గురించి ఉత్తరములను వ్రాసిరనే నేరమారోపింపబడినది.

పైహైకోర్టులువద్ద గతవారం పిటిషను చేసిన శ్రీ ఓలేటి నరసింహస్వామిగారిని శ్రీకాకుళం పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి శ్రీకాకుళంటవును కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బుర్రసు వెంకటరత్నంగారినిన్ని 9 వ తేదీని శ్రీకాకుళంలో అరెస్టు చేసి

బావట్ల శిక్షలు

సెప్టెంబరు 10:—క్రిందటి నెల 13 వ తేదీన, తరువాత అరెస్టుచేయబడి, నేటివరకు బావట్ల సబ్ జైలులో ఉంచబడిన శ్రీ వేదాంతం వాసుదేవరావు, శ్రీ లక్కరాజు భార్గవ మనోహరరావు, శ్రీ స్థానం పార్థసారథి, శ్రీ కప్పగంతుల శ్రీరామమూర్తిగార్లను ఒంగోలు అడిషనల్ ఫస్టుక్లాసు మాజస్ట్రేటు జనాబ్ మహమ్మద్ అన్‌సారి సాహెబ్‌గారు, నిన్న విచారించి నేడు డిఫెన్సు ఇండియారూల్సు 38 (5) క్రింద శ్రీ వేదాంతం వాసుదేవరావు, శ్రీ లక్కరాజు భార్గవమనోహరరావుగార్లకు చెరి 18 నెలలు కఠినశిక్ష, చెరి రు 200/- జరిమానా వేయుచు జరిమానా కట్టనిపక్షమున అధికముగ చెరి 4 మాసములు జైలుశిక్షయు, శ్రీ స్థానం పార్థసారథి, శ్రీ కప్పగంతుల శ్రీరామమూర్తిగార్లకు చెరి 18 నెలల కఠిన శిక్షయు, రు 50/- జరిమానా, కట్టనిచో చెరి 2 మాసములు అధికమగు జైలు శిక్షయు, విధించుచు తీర్పుచెప్పిరి. పైనఒంగురు బళ్లారి సెంట్రల్ జైలుకు పంపబడిరి.

నిడుబ్రోలు

సెప్టెంబరు 10:—నిడుబ్రోలు స్టేషను నుంచి ప్రయాణికుల రాకపోకలకు 12 వ తేదీ నుంచి టికెట్లు యిత్తురని తెలియుచున్నది.

9 వ తేదీనుంచి పాల్సెన్సు వగైరాలకు బుక్కింగు మొదలుపెట్టిరి. స్టేషను మరమ్మతులు అన్ని పూర్తిఅయినవి.

అనంతవరం సత్యాగ్రహుల అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 9:—
తెనాలి తాలూకా అనంతవరం నుండి బయలుదేరిన శ్రీ గాదిరాజు చంద్రశేఖరశర్మ, శ్రీ నాగళ్ల భగవానిశంకరరావు, శ్రీ గాదిరాజు వెంకటరామశర్మ శ్రీ దొప్పలపూడి పూర్ణయ్యగార్లు శాసనములను తిరస్కరింపవలసినదిగా ప్రబోధించి రని పైనల్గురిని కొల్లూరు పోలీసువారు కొల్లూరునుండి అరెస్టుగావించి తెనాలికి తీసికొనివచ్చిరి. పైనల్గురిని తెనాలి సబ్‌జైలులో నుంచిరి.

నల్గురు స్త్రీ వాలంటీర్ల అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 9:—
తెనాలి డిస్ట్రిక్టుమునసబుకోర్టులో నిన్నటిరోజున శ్రీమతి కల్లూరి తులశమ్మ (మోపర్తు) శ్రీమతి వాశిరెడ్డి అఖిలాండమ్మ (చేబ్రోలు) శ్రీమతి పెనుమత్స క్షేమాంబ (తెనాలి) గార్లు ప్రవేశించి నిషేధకరపత్రములు పంచిపెట్టుచు వుద్యోగులను రాజీనామా లివ్వమని పికెటింగు జేసినందులకు గాను తెనాలి పోలీసువారు పైశ్రీరిని అరెస్టుగావించి సబు జైలునందుంచిరి.

మంతెన వెంకటరాజుగారియింటిని సోదాచేయుట

తెనాలి, సెప్టెంబరు 9:—
గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంతెన వెంకటరాజుగారి యింటిని 6-వ తేదీని తెనాలి సర్కిలు ఇన్‌స్పెక్టరు ఆకునూరి వీరభద్రరావుగారు తమసిబ్బందితో వెళ్లి సోదాగావించిరి. నిషేధ గ్రంథములు కొన్నిమాత్రమే దొరికినవి.

బెజవాడలో శిక్షలు

సెప్టెంబరు 9:—లోగడ పోలీసువారిచే అరెస్టుచేయబడి పదిహేనురోజులు రిమాండునం దుంచబడి కదలివేయబడిన కాకాని వెంకటరత్నంగారిని అర్డినెన్సుక్రింద తిరిగి అరెస్టుచేసి రాయవెల్లూరు పంపిరి.

మాజీ జిల్లాబోర్డు మెంబరగు ములుకుట్ల వెంకటప్పయ్యగారికి బెజవాడ సబుకలెక్టరుగారు తొమ్మిదిమాసములు కఠినశిక్ష విధించిరి.

బెజవాడ వాస్తవ్యులగు పి.వి. రాఘవరావు గుప్తాగారికి బెజవాడ సబుకలెక్టరుగారు ఆరుమాసములు శిక్షవిధించిరి.(స్వ.వి)

రామచంద్రపురం అరెస్టులు

సెప్టెంబరు 10:—ఇదివరలో అరెస్టుచేయబడిన కళ్లేపల్లి రామమూర్తిగారిని (దాక్షారామ) విడుదలచేశారు.

నిన్నసాయంత్రం రామచంద్రపురములో పాత విద్యార్థియైన శ్రీ పెదపాటి వెంకట్రావుగారిని, ఇదివరలో యూనియనుబోర్డు సమాస్తా అయిన శ్రీ కస్తూరి వెంకట్రావుగారిని పోలీసువారు అరెస్టుచేశారు. స్థానిక సబుమేజస్ట్రేటుగారు వారిద్దరికి ఈరోజు పదిదినములవరకు రిమాండు యిచ్చారు. (స్వ. వి)

విశాఖపట్నం మ్యునిసిపలు కౌన్సిలరు అరెస్టు

సెప్టెంబరు 11:— స్థానిక మునిసిపల్ కౌన్సిలరగు శ్రీ కొల్లూరు వీరభద్రరావుగారు నిన్న మధ్యాహ్నం 3 గంటలకు టౌన్ పోలీసువారిచే డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 38 (5) క్రింద అరెస్టుచేయబడి విశాఖపట్నంసబ్ డివిజనల్ మేజస్ట్రేటువారి యెదుట హాజరుచేయబడిరి. పదవ కేసువిచారణను 12-9-1942 తేదీకి వాయిదాచేయబడెను. అంతవరకు శ్రీ వీరభద్రరావుగారు స్థానిక సెంట్రల్ జైలులో రిమాండునందుంచబడినట్లు తెలియుచున్నది.

జండు
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును, బలమును ఆరోగ్యమును నిచ్చును.
ZANDU BALAMRIT
BEST TONIC for Rickety Children
ధర బుడ్డి 1-కి రు. 0-11-0.
క్యాటలాగు కావలసినవారు ఈ క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దావెూదర్ అండ్ కంపెనీ,
92 పెరుమాళ్ మొదలీవీధి, మదరాసు.
జండుకంపెనీ ఔషధములన్నియు అన్ని చోట్లను జండుఏజంట్లవద్దనే దొరకును.

అజీర్ణాన్నిపారద్రోలండి!
దిక్కుమాలిన అజీర్ణమును పారద్రోలి, ఆరోగ్యవంతులను, హుషారులు తీవ్రశక్తి చేకూర్చుటకు బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' బిళ్లలుగాని లేదా కొద్ది దూర్దనుగాని కీడు లేదు. ప్రపంచమంతటను ఖ్యాతి పొందినవి. బైసురేటెడ్ మగ్నీషియా Bisurated Magnesia' ను వాడుడును, సిఫారుచేయుడును.
బిళ్లలుగాని, దూర్దగాని, కొద్దిగా అందరివద్దను, బ్రోర్లలోను దొరకును.
బైసురేటెడ్ మెగ్నీషియా
S. I. 3



Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.
(657)
స్టార్టు చేయుటకు & లైటుకు

"జపాను ఆయుధ బలంద్వారా ప్రాదేశాలనన్నిటిని వశపరచుకొని ప్రపంచమంతా గెలవాలి."
"జపాను పైడ్సు" పత్రికలో ఒసాటానైనిటీ. "ఆసియా ఆసియావాసులది అనటంలో జపానుభావ మేమంటే ఆసియా జపానువారిదని."
డాక్టరు పి. కె. పాటీ, చీనా కౌన్సిల్ జనరల్, కలకత్తా.



మనమంతా విధిగా-
మతభేదాలన్నిత్యజించి
దేశీయయుద్ధరంగాన
కలిసికట్టుగా పనిచేయాలి
జపానువారిని నిరోధించుటకు!
TG. G.P.U. 7B.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.